PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ

ప్రజాశక్తి


ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 131 | విజయవాడ, శుక్రవారం 13 డిసెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 13 December 2024 | Rs







2026 మార్చి నాటికి 7.95 లక్షల ఇళ్లు

- గృహనిర్మాణ శాఖ కార్యదర్శి అజయ్‌జైన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 2026 మార్చి నాటికి 7.95 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు చివరి నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి వాటి తాళాలను లబ్ధిదారులకు అందజేయనున్నట్లు చెప్పారు. అక్టోబరు 21, 22వ తేదీల్లో గుంటూరులో పిఎంఎవై గ్రామీణ్ 2.0 ప్రాంతీయ సదస్సు నిర్వహించామన్నారు.

పిఎంఎవై అర్బన్ 2.0 పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. గృహనిర్మాణ కార్యక్రమంలో నాణ్యత పరీక్షల కోసం డ్రోన్‌లను వినియోగించే విషయంలో విశాఖ, కడపలో పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఇళ్ల నిర్మాణం విషయంలో కొత్త ఇసుక పాలసీని అనుసరిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.35 వేల నుంచి రూ.లక్ష వరకూ రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని జిల్లాల్లో అప్రోచ్, ఇంటర్నల్ రోడ్లు పాడవడం సమస్యగా మారిందని చెప్పారు. అల్లూరి జిల్లాలో సబ్‌ప్లాన్ కింద ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు అదనపు సాయం ఇచ్చామన్నారు. 2024 డిసెంబరు నుంచి 2025 మే వరకూ పీక్ వర్కింగ్ సీజన్‌గా భావించి జిల్లా కలెక్టర్లు వారానికోసారి సమీక్షలు, క్షేత్ర సందర్శనలు చేపట్టాలని కోరారు.

రూ.143 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు

- సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కన్నబాబు

సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు రూ.143 కోట్లు కేటాయించినట్లు ఆ శాఖ కార్యదర్శి కన్నబాబు తెలిపారు. మొత్తం 3,932 హాస్టళ్లకు మరమ్మతులు చేయడంతోపాటు మరో రూ. 8.11 కోట్లతో బిసి గురుకులాల హాస్టళ్లకు మరమ్మతులు చేయనున్నట్లు చెప్పారు. బలహీన వర్గాల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పిఎం అజయ్ కార్యక్రమాన్ని వెంటనే గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్లను కోరారు లేనిపక్షంలో నిధులు నిష్ఫలంగా మారే ప్రమాదముందన్నారు. గిరిజనులకు గుర్తింపు కార్డులు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసేందుకు సింగిల్ విండో కార్యక్రమాన్ని నిర్వహించి, వారికి అవసరమైన రేషన్‌కార్డులు, ఇతర ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా గిరిజనులకు సంబంధించి హౌస్ హోల్డ్ సర్వే చేపట్టాలన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా నెల్లూరులో సర్వే చేసినట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో కాఫీ తోటల సాగు విస్తీర్ణం పెంచుతామన్నారు.



కలెక్టర్ల సదస్సు రెండో రోజు

మూడు నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి

హోంశాఖ సమీక్షలో సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రానున్న మూడు నెలల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలను పూర్తిగా అదుపులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలీసు అధికారులను అదేశించారు. కలెక్టర్ల సమావేశంలో భాగంగా రెండవ రోజైన గురువారం నాడు హోమ్‌శాఖపై సిఎం సమీక్ష నిర్వహించారు తొలుత డిజిపి ద్వారకా తిరుమలరావు పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం సిఎం మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు రక్షణ, యువత డ్రగ్స్‌కు గంజాయికి బానిసవ్వకుండా నిఘా పెట్టడం, సైబర్ సేఫ్టీ వంటి అంశాలపై పోలీసులు దృష్టి పెట్టాలని సూచించారు. రహదారి భద్రత, ఆస్తుల పరిరక్షణ వంటి అంశాలనూ విస్మరించకూడదన్నారు. సిసిటివి, డ్రోన్లు, ఎఎఫ్ఐఎస్, ఎఐ వంటి అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని స్మార్ట్ పోలీసింగ్ అలవరుచుకోవాలని చెప్పారు. నేరాల నియంత్రణకు పూర్తిగా సాంకేతికతను వినియోగించుకోవాలని, పబ్లిక్ స్థలాలు, ప్రార్థనా మందిరాలు, షాపింగ్‌మాల్స్ దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయాలని తెలిపారు. గతంలో నేరస్తులను నేరస్తులుగానే చూశామని, కానీ నేడు రాజకీయ ముసుగులో ఉన్నారని పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో సైబర్ సెక్యూరిటీ విభాగం కూడా క్రియాశీలకంగా పనిచేయాలని, నేరస్తుల వివరాలు ఆన్‌లైన్లో ఉంచాలని తెలిపారు. అంతకుముందు డిజిపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ ఇప్పటివరకూ 15,587 కెమెరాలు ఏర్పాటు చేశామని, వీటి ఆధారంగా 1,330 కేసులు గుర్తించామని చెప్పారు. రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో సిసిటివి ఫుటేజ్ ద్వారా చేధించిన కేసుల వివరాలను వెల్లడించారు. దేవాలయాల దొంగలు, బైకులు, గొలుసు దొంగలను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకూ 14,787 కిలోల గంజాయిని సీజ్ చేశామని, 627 మంది అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేశామని చెప్పారు. యువత గంజాయికి బానిసలు కాకుండా బిస్మార్ట్, డోంట్ స్మార్ట్ పేరుతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య

'ప్రైవేటు విద్యావ్యవస్థను దెబ్బతీయడం మా విధానం కాదు. దానికి దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దడమే మా లక్ష్యం' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విద్యాశాఖపై జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యలో నాలెడ్జ్‌ను ప్రోత్సహించే సమయంలో ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో కలిసి నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలని చెప్పారు. డిజిటల్ టీచింగ్, లెర్నింగ్‌పై దృష్టిసారించాలని చెప్పారు. స్కిల్‌డెవలప్‌మెంట్ విభాగాన్ని కూడా విద్యాశాఖ కిందకు తీసుకురావాలని అన్నారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెరిగి జీరో డ్రాపవుట్స్ తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, అకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంపై కలెక్టర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలని చెప్పారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో 79,75,284 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సాల్ట్) ప్రాజెక్టు అమలు చేస్తున్నామని తెలిపారు. 78శాతం మంది విద్యార్థులకు అపార్ ఐడీలు జారీ చేశామని చెప్పారు.

జగనన్న ఇళ్ల పట్టాలు పరిశీలించండి
అనర్హులకు రద్దు చేయండి : సిఎం ఆదేశం

జగనన్న కాలనీల్లో ఇచ్చిన ఇళ్లపట్టాలను పరిశీలించి, అనర్హులుంటే రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ల సమావేశంలో ఈ విషయాన్ని మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, డోలా బాలవీరాంజనేయస్వామి, నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ హౌసింగ్, రెవెన్యూ శాఖలు జగనన్న కాలనీల్లో ఇచ్చిన ఇళ్లస్థలాలను పరిశీలించాలని చెప్పారు. లబ్ధిదారులందరినీ పరిశీలించి నిజమైన లబ్ధిదారులు ఉంటే పట్టాలు ఇస్తామని, లేదంటే రద్దు చేస్తామని చెప్పారు. ఈ అంశం డైరెక్టర్ విజిలెన్స్ కూడా విచారణ చేయాలని అన్నారు. భూ వివాదాలు, భూ కబ్జాల కేసుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో జాయింట్ టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హోంశాఖకు వస్తున్న ఫిర్యాదుల్లో అత్యధిక భాగం భూసంబంధిత వివాదాలే ఉంటున్నాయని, వీటి పరిష్కారానికి రెవెన్యూ, హోంశాఖలు కలిసి పనిచేస్తే బాగుంటుందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత కోరగా చంద్రబాబు పై విధంగా స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పి, ఆర్‌డివో, డిఎస్పి సభ్యులుగా జాయింట్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు.

22ఏ భూములను జాగ్రత్తగా పరిశీలించాలి : మంత్రి అనగాని

22ఏ భూములను జాగ్రత్తగా పరిశీలించాలని రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. 22ఏ లో దేవాదాయ భూములతో పాటు రకరకాల భూములు ఉన్నాయని అన్నారు. అందువల్ల ఏ కేసుకు ఆ కేసు పరిశీలించాలని చెప్పారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణలో ఒక అడ్వకేట్‌ను అందుబాటులో ఉంచి లీగల్ సంబంధిత ఫిర్యాదులను అక్కడక్కడే పరిష్కరించాలని తెలిపారు. రెవెన్యూ శాఖ ప్రత్యేకప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా మాట్లాడుతూ శాఖకు వచ్చిన ప్రతిఫిర్యాదును కలెక్టర్లు పరిష్కరించాలని చెప్పారు. ఎమ్మార్వోలు డిజిటల్ లాకర్లను ఎవరికీ ఇవ్వొద్దని ఆదేశించారు.

గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేయండి

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విద్యుత్‌శాఖపై సమీక్షలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దాలని, అవసరమైతే గ్రీన్ కారిడార్స్ తయారు చేయాలని చెప్పారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ విద్యుత్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రీన్ ఎనర్జీ,గ్రీన్ హైడ్రోజన్ చాలా ముఖ్యమని చెప్పారు. పిఎం సూర్యఘర్ కింద ప్రతి ఇంటిపై విద్యుత్ ఉత్పత్తి చేసే పరిస్థితి రావాలని చెప్పారు. ఈ పథకంలో సబ్సిడీ కూడా వస్తోందని, వినియోగించుకున్న తరువాత మిగిలిన విద్యుత్‌ను అమ్ముకోవచ్చని వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రోన్ల ద్వారా విద్యుత్ తీగలను తనిఖీ చేయాలని చెప్పారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాట్లపై కలెక్టర్లు దృష్టిసారించాలని కోరారు. పిఎం సూర్యఘర్‌లో కోటి ఇళ్లకు సోలార్ రూఫ్‌టాఫ్ పెట్టాలన్నది కేంద్రప్రభుత్వం లక్ష్యమని చెప్పారు.

స్తంభాలు తొలగించేందుకు డబ్బులు : అచ్చెన్నాయుడు

రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం చేసే సమయంలోగానీ, పేదవాళ్ల ఇళ్లు నిర్మించే సమయంలో అడ్డుగా ఉన్న స్తంభాలను తొలగించేందుకు విద్యుత్ శాఖ అధికారులు అందుకయ్యే భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని వ్యవసాయ శాఖమంత్రి కె అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు స్పందిస్తూ ఆ ఖర్చులు ప్రభుత్వం భరించాలంటే వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం పడుతుందని చెప్పారు. మరలా విద్యుత్ చార్జీలు పెంచుతున్నారని అంటారని అన్నారు. ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు.

'వారికి' సొంత జిల్లాల్లోనే స్థలం

- రాజధానిలో పనులకు 20 వేల కోట్లకు పాలనా ఆమోదం
- కలెక్టర్ల సమావేశంలో చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి పరిధిలో గతంలో స్థలాలు పొందిన వారికి, వారి సొంత జిల్లాలోనే స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ల సమావేశంలో అధికారులు తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ప్రాథమికంగా అంగీకరించారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి పరిధిలో 50,793 మందికి స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కలెక్టర్ల సమావేశంలో రెండవరోజైన గురువారం చర్చ జరిగింది. వీరందరికి వారి సొంత జిల్లాల్లోనే స్థలాలు కేటాయించాలన్న అధికారుల ప్రతిపాదనకు స్పందించిన సిఎం ఆ మేరకు స్థలాలు చూడాలని కలెక్టర్లకు సూచించారు. రాజధానిపై జరిగిన చర్చలో సిఆర్‌డిఎ కమిషనర్ మాట్లాడుతూ పనుల పున:ప్రారంభానికి రూ.20,500 కోట్లకు అథారిటీ ద్వారా పరిపాలనా ఆమోదం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ రూ.31 వేల కోట్లను టైఅప్ చేశామని చెప్పారు. బుధవారం జరిగిన ఆసియా అభివృద్ధి బ్యాంకు బోర్డు సమావేశంలో రాజధానికి రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారని వివరించారు. గతంలో సిఆర్‌డిఏ పరిధిని తగ్గించారని, ప్రస్తుతం యథాతథస్థితికి తీసుకొచ్చామని వివరించారు. దీనిపై సిఎం మాట్లాడుతూ అమరావతి యువతకు ఉపాధి కల్పించే రాజధానిగా ఉండాలని, తిరుపతి, విశాఖ, అమరావతి నగరాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించే ఉద్దేశంతో పనిచేస్తున్నామని చెప్పారు. పలు నాలెడ్జి ఎకానమీ యూనివర్శిటీలు వస్తున్నాయని, ప్రపంచంలోని టాప్ 10 విశ్వవిద్యాలయాలు, టాప్ 10 ఆస్పత్రులు అమరావతికి వస్తున్నాయని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు.

డ్రోన్, మ్యారిటైమ్ పాలసీలకు కేంద్ర ప్రశంస

- ఐ అండ్ ఐ కార్యదర్శి సురేష్ కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన డ్రోన్, మ్యారిటైమ్ పాలసీలకు కేంద్రం నుంచి ప్రశంసలు వచ్చాయని, ఇలాంటి పాలసీలు ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని కేంద్రం పేర్కొన్నట్లు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల (ఐ అండ్ ఐ) శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. పెట్టుబడులు, మౌలిక సదుపాయాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం చాల ముఖ్యమని ఇందుకు అవసరమైన భూసేకరణకు జిల్లా కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యమివ్వాలని అన్నారు. పోర్టులు గ్రోత్ ఇంజన్‌కు ఎంతో కీలకమైనవని, రామాయపట్నం, కృష్ణపట్నం, మచిలీపట్నం, కాకినాడ, మూలపేట పోర్టులు ముఖ్య భూమిక పోషిస్తాయన్నారు. జిల్లాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు అనువైన స్థలాలు గుర్తించాలని కోరారు. ఇప్పటికే చేపడుతున్న విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. వాటర్ డ్రోన్, సీ ప్లేన్ ప్రాజెక్టులు ప్రకాశం బ్యారేజీ, శ్రీశైలం, అరకు, లంబసింగి, రుషికొండ, కోనసీమ, కాకినాడ, తిరుపతి, గండికోట, నరసాపురంలో ఏర్పాటు చేయబోతున్నామని, ఇందుకు కలెక్టర్లు సహకారం అందించాలని కోరారు. డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని, ఆయా జిల్లాల్లో డ్రోన్ శిక్షణ కొరకు ఔత్సాహికులైన విద్యార్థులు, యువతను గుర్తించి పంపాలని అన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఇప్పటికే గుర్తించామని తెలిపారు. భారత్ నెట్ 2లో భాగంగా పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ కల్పించిన ఏకైక రాష్ట్రం ఎపి అని అన్నారు. జిల్లా ఆర్‌టిజిఎస్ కేంద్రాల నిర్మాణాలను కూడా పూర్తి చేస్తామన్నారు. పైపులైన్ గ్యాస్ నిర్మాణాలకు కూడా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు సహకరించాలని కోరారు.

ఉపాధి పథకంలో 21.50 కోట్ల పనిదినాలు

- పైలెట్ సర్వేలో 10,958 పింఛన్లలో 563 అర్హత లేనివే : పిఆర్ అండ్ ఆర్‌డి ముఖ్య కార్యదర్శి శశిభూషణ్

ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ ఏడాది 21 కోట్ల 50 లక్షల పని దినాలు కల్పించాలని లేబర్ బడ్జెట్ రూపొందించినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే రూ.6,804 కోట్ల పనులు జరిగాయని, 2.03 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని కల్పించినట్లు చెప్పారు. రోజుకు మూడు లక్షల మంది ఈ పథకంలో పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 23న రాష్ట్రవ్యాపంగా 13,326 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రికార్డు నెలకొల్పామన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో సిసి, బిటి, డబ్ల్యూబిఎం రోడ్ల నిర్మాణానికి, పశువుల షెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. అనర్హులు పింఛన్లు పొందుతున్నారన్న ఫిర్యాదులతో నిర్వహించిన పైలెట్ సర్వేలో మండలానికి ఒక సచివాలయం చొప్పున 10,958 పింఛన్లను తనిఖీ చేయగా, వీటిలో 563 పింఛన్లు అనర్హత కలిగినవని తేలిందన్నారు. వికలాంగుల కోటాలో అనర్హత కలిగిన పింఛన్లు అధికంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా సుమారు 64 లక్షల సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాలను పొదుపు నుంచి ఆదాయార్జన సంఘాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రూ.కోటి వరకూ పొదుపు చేసిన వాటిని మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌గా, రూ.కోటి నుంచి 10 కోట్లు పొదుపు చేసిన వాటిని స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీరాజ్ శాఖ కేంద్రం నుంచి నాలుగు జాతీయ అవార్డులు పొందిందని చెప్పారు. రాష్ట్రంలో 80 వేల కిలోమీటర్ల పంచాయతీరాజ్ రహదార్లు, 68 వేల కిలోమీటర్ల ఇంటర్నల్ సిసి రోడ్లు ఉండగా, ఈ ఏడాది మూడు వేల కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామని, రానున్న నాలుగేళ్లలో 14 వేల కిలోమీటర్ల సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా 10,496 పనులు చేపట్టినట్లు చెప్పారు.

అవుట్ సోర్సింగ్‌కు ఎపిటిడిసి హోటళ్లు

పర్యాటక శాఖ సమీక్షలో సిఎం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న హోటళ్ల గదులను అవుట్‌సోర్సింగ్‌కు అప్పగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టూరిజం డిపార్ట్‌మెంట్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఎపిటిడిసి) యజమానిగా ఉండకూడదని, కేవలం సౌకర్యాలు కల్పించి ప్రమోట్ చేసేలా ఉండాలని చెప్పారు. హోటళ్లను పబ్లిక్, ప్రైవేట్, పార్ట్‌నర్‌షిప్ (పిపిపి) విధానంలో తీసుకొస్తున్నామని, ఎపిటిడిసి హోటళ్లను తాజ్ గ్రూప్స్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

చంద్రబాబు మాట్లాడుతూ విజయవాడతో సహా రాష్ట్రంలో ఎక్కడా సరైన హోటల్ లేదని అన్నారు. 'కనీసం 50వేల గదులు వచ్చేలా ఉండాలి. టూరిజానికి ఇండస్ట్రీ హోదా ఇచ్చాం. పెద్ద హోటల్స్ రావడానికి అభ్యంతరం ఉండదు' అని అన్నారు'. మార్కెటింగ్ చేసి కావాల్సిన భూములు అప్పగిస్తే పెట్టుబడిదారులు వారంతట వారే వస్తారని చెప్పారు. పర్యాటకులు ఏం కోరుకుంటున్నారో దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. పర్యాటక అవసరాల కోసం ప్రభుత్వాన్ని భూమి అడిగే విధంగా కాకుండా హోటళ్ల ఏర్పాటు చేసేందుకు తమ వద్దే భూమి ఉందనే స్థాయికి ఎపిటిడిసి రావాలని అన్నారు. ఒకటి, రెండు కేంద్రాల్లో రూ.3 – 4 వేల కోట్లు ఖర్చుచేసి పిపిపి విధానంలో 'టూరిజం డెస్టినేషన్'కు వెళ్లాలనే ఆలోచన ఉందన్నారు.

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యాటక అభివృద్ధి కోసం పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు తీసుకొచ్చారని వివరించారు. పెట్టుబడి దారులు ఏ ప్రాంతాల్లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారో తెలుసుకునేందుకు విజయవాడలో ఈ నెల 17వ తేదిన కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఫిబ్రవరి 1 నుంచి సిపిఎం రాష్ట్ర మహాసభ

- ఆహ్వాన కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు

ఫిబ్రవరి 1 నుంచి మూడురోజుల పాటు జరగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభను సమిష్టి కృషితో విజయవంతం చేయాలని మహాసభ ఆహ్వాన కమిటీ పిలుపునిచ్చింది. గురువారం నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ ఆహ్వాన కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రప్రథమంగా 1978లో సిపిఎం రాష్ట్ర మహాసభ నిర్వహించారన్నారు. తిరిగి 46 ఏళ్ల తరువాత నిర్వహించే అవకాశం దక్కడం సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు, ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు రానున్న రోజుల్లో ఎటువంటి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించాలో ఈ మహాసభలో నిర్ణయాలు తీసుకుంటారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సూపరింటెండెంట్ బి.రాజేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు అబ్బయ్యరెడ్డి, ఎల్లంకి వెంకటేశ్వర్లు, లాయర్ అసోసియేషన్ నాయకులు అంకయ్య, బి.వి.రమణారెడ్డి తదితరులు మాట్లాడారు.

గిరిజన గురుకులాల టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- సమ్మె మరింత ఉధృతం
- యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎపి గిరిజన సంక్షేమ గురుకులాల ఔట్ సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి డిమాండ్ చేసింది. కమిటీ పిలుపు మేరకు గురువారం నిర్వహించిన 'ఛలో విజయవాడ' కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ టీచర్లు, లెక్చరర్స్ వేలాదిగా పాల్గొని, ధర్నా చౌక్‌లో నిరసన తెలియజేశారు. గత నెల 16వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సమ్మెను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.లక్ష్మీనాయక్, జె.మల్లిఖార్జున నాయక్‌లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మద్దతు కోరడం, 16న ఐటిడిఎ, డిటిడబ్ల్యు కార్యాలయాల వద్ద ధర్నాలు, 17న బిక్షాటన, 18న పిల్లలకు ధర్నా శిబిరాలలో పాఠాల బోధన, 19న ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద ధర్నాలు, సామాజిక వినతి పత్రాలు ఇవ్వడం, 20న విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలల ముందు నిరసనలు, 21న వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ జెఎసి ఛైర్మన్ ఎ.వి నాగేశ్వరరావు గిరిజన సంక్షేమ గురుకులాల టీచర్స్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గిరిజన గురుకులాల టీచర్లను గత ప్రభుత్వం అన్యాయంగా ఔట్ సోర్సింగ్ పద్ధతిలోకి మార్చిందన్నారు. దాదాపు 10 ఏళ్లకుపైగా గిరిజన విద్యార్థులకు నిబద్ధత, అంకిత భావంతో అతి తక్కువ వేతనాలకే సేవలందిస్తున్న వీరి వేతనాలను వెంటనే పెంచాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ తరహాలో కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని, మెగా డిఎస్సి నుంచి మినహాయింపు ఇచ్చి అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ నర్సింగరావు మాట్లాడుతూ, గురుకుల టీచర్లు చేయబోయే పోరాటాలన్నింటికీ మద్దతు ఇస్తానని తెలియజేశారు. గిరిజన సమాఖ్య అధ్యక్షులు కె.రాజానాయక్ సంఘీభావం తెలుపుతూ గిరిజన ప్రాంతాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులపై వివక్ష తగదని, వీరందర్నీ కాంట్రాక్టు విధానంలోకి మార్చాలని డిమాండ్ చేశారు.



ఔట్ సోర్సింగ్ టీచర్లు, లెక్చరర్లనుద్దేశించి మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు

సిఎంకు లేఖ రాసిన సిపిఐ

గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులను కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సిఆర్‌టి)గా మార్చి 2022 పిఆర్‌సి ప్రకారం జీతాలు చెల్లించాలని సిపిఐ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ గురువారం లేఖ రాశారు. గత 15 ఏళ్లుగా వీరు గిరిజన సంక్షేమ గురుకులాల్లో అతి తక్కువ జీతానికి పని చేస్తోన్నారని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం వీరి డిమాండ్లపై చర్చించి వెంటనే పరిష్కరించాలని సిఎంను కోరారు.

ట్రూ అప్ ఛార్జీల భారం వద్దు

- పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి
- విద్యుత్ భారాలను నిరసిస్తూ బిల్లుల దహనం

ప్రజాశక్తి - యంత్రాంగం



నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో విద్యుత్ బిల్లులను దహనం చేస్తూ నిరసన తెలుపుతున్న నాయకులు, మహిళలు

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని, వెంటనే ట్రూ అప్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో ప్రజలపై భారాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా గురువారం విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ భారాలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అల్లూరి జిల్లా అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోని బిడ్డగుడలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కిండంగి రామారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం తగదన్నారు. ఎన్నికల సమయంలో విద్యుత్ బిల్లులు పెంచబోమని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారం చేపట్టాక ఛార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో పేద ప్రజలపైన రూ.17 వేల కోట్ల భారం మోపడం దారుణమన్నారు. స్మార్ట్ మీటర్లు ఎవరి కోసం పెడుతున్నారని ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండల కేంద్రంలోని రామతీర్థం రోడ్డులో చేపట్టిన నిరసన కార్యక్రమంలో విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్.అమ్మన్నాయుడు తదితరులు పాల్గొన్నారు. బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెంలో విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం పలు దుకాణాలకు సంబంధించిన విద్యుత్ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి.. ప్రజలపై మోయలేని భారాలు మోపుతోందని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రూరల్ మండలం దెయ్యాలతిప్ప గ్రామంలో, ఆకివీడులోని మల్లులవారివీధిలో, యలమంచిలి మండలంలోని గుంపర్రు సెంటర్‌లో, పాలకోడేరులోని పెన్నాడ అగ్రహారంలో విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. తణుకులో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. కర్నూలు నగరంలోని సుందరయ్య సర్కిల్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ మాట్లాడారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సెంటర్లో లారీ హమాలీ యూనియన్ శాఖ ఆధ్వర్యంలో బిల్లులు దహనం చేశారు. పగిడ్యాల, నందికొట్కూరు, కొత్తపల్లి, ఆత్మకూరు మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టారు.

రైల్వే గుర్తింపు ఎన్నికల్లో ఎస్‌సిఆర్‌ఎంయు ఆధిక్యత

- రెండో స్థానంలో ఎస్‌సిఆర్‌ఇఎస్

ప్రజాశక్తి-విజయవాడ

రైల్వే రంగంలో దేశ వ్యాప్తంగా జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ (ఎస్‌సిఆర్‌ఎంయు) ఆధిక్యత సాధించింది. మొత్తం పోలైన 68,723 ఓట్లకు 32,371 ఓట్లు మజ్దూర్ యూనియన్‌కు వచ్చాయి. రెండో స్థానంలో రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ (ఎస్‌సిఆర్‌ఇఎస్)కు 29,266 (42.91 శాతం) ఓట్లు వచ్చాయి. ఈ నెల 4న జరిగిన ఎన్నికల్లో దక్షిణ మధ్య రైల్వేలో 68,723 ఓట్లు పోలు కాగా 512 ఓట్లు చెల్లలేదు. గురువారం ఓట్ల లెక్కింపు జరిగింది. దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్)లోని పది డివిజన్ల పరిధిలో మొత్తం 78,434 మంది ఓటర్లు ఉన్నారు. ఐదు సంఘాలు ఈ ఎన్నికల్లో పోటీ చేయగా ప్రధానంగా ఆర్‌ఎంయు, ఆర్‌ఇఎస్ మధ్యనే పోటీ నెలకొంది.

ఎసిసి కార్మికులకు నష్టపరిహారం

- సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎసిసి సిమెంట్ కార్మికులకు కోర్టు తీర్పు ప్రకారం రావాల్సిన నష్టపరిహారం రూ.43 కోట్లను 12 శాతం వడ్డీతో సహా వెంటనే చెల్లించేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. తాడేపల్లిలో కార్మికులు చేపట్టిన నిరాహారదీక్షా శిబిరాన్ని సిఐటియు అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014లో సెంట్రల్ లేబర్ కోర్టు, హైకోర్టులు ఎసిసి కార్మికులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ఫ్యాక్టరీ భూములు అమ్మి వడ్డీతో సహా చెల్లించాలని తీర్పు ఇచ్చినా నేటికీ అమలు కాలేదని తెలిపారు. కార్మికులకు పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ కూడా ప్రభుత్వం అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. 32 ఏళ్లుగా కార్మికులకు రావాల్సిన నష్టపరిహారం చెల్లించకపోగా, ఫ్యాక్టరీ స్థలంలో కార్మికులు వేసుకున్న గుడిసెలను తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ నేలమట్టం చేయడం సరైన చర్య కాదని, కమిషనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తొమ్మిది రోజులుగా ఎసిసి కార్మికులు నిరాహారదీక్ష చేస్తున్నట్లు తెలిపారు.

వ్యవసాయశాఖలో బదిలీల రగడ!

- లాభదాయక స్థానాలైనందున ట్రాన్స్‌ఫర్లు వద్దంటున్న కొందరు అధికారులు
- ఆపించేందుకు ప్రభుత్వ పెద్దలకు భారీగా ముడుపులు
- నిలిచిపోయిన మార్పులు

8

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 131 | విజయవాడ, శుక్రవారం 13 డిసెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 13 December 2024 | Rs





అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, చిత్రంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ తదితరులు

భాగస్వామ్య భూసేకరణ

- పారిశ్రామిక ప్రాంతాల్లో కొత్త పద్ధతి
- పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ
- నాలెడ్జ్‌లో తెలుగు పిల్లలు నెంబర్‌వన్‌గా ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పరిశ్రమలకు అవసరమైన భూములు ఇచ్చే విషయంలో రైతులను భాగస్వామ్యం చేసి సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. వారిని భాగస్వామ్యం చేయడం ద్వారా ఇండస్ట్రియల్ పార్కులను వారే అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు. ఇదే అమలయితే ప్రస్తుతం ఉన్న భూసేకరణ చట్టం చెట్టెక్కిపోయే ప్రమాదము ఉంది. వెలగపూడి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సమావేశం రెండోరోజు పలు అంశాలపై చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. పర్యాటకం, రాజధాని అమరావతి, రెవెన్యూ, విద్య, విద్యుత్, పరిశ్రమలు, ఐటిపార్కులు వంటి కీలక అంశాలపై రెండో రోజు చర్చ జరిగింది. తొలుత అన్ని విభాగాల అధికారుల నుండి సమాచారం తీసుకోవడంతోపాటు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పారిశ్రామిక పాలసీలపై ఆయన మాట్లాడుతూ భూసేకరణలో రైతులే నేరుగా భాగస్వామ్యం అయ్యేలా చూడాలని ఆదేశించారు. వారంతా ముందుకొచ్చి ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేసుకుంటామంటే ప్రోత్సహించాలని సూచించారు. సేకరించాల్సి వచ్చిన సమయంలో వారిని భాగస్వామ్యం చేయడం మంచి ఫలితాలు ఇస్తుందని తెలిపారు. పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో జాప్యం చేయొద్దని సూచించారు. ఈ విషయంలో కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఐటి పార్కుల కోసం భూములు సేకరించాలని సూచించారు. కడపలోని కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని, తిరుపతిలోనూ 500 ఎకరాల అవసరం ఉందని సూచించారు. డ్రోన్ మారిటైమ్ పాలసీకి కేంద్రం ప్రశంసలు అందించిందని, పోర్టుల నిర్మాణం కీలకమని, ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని సిఎం ఆదేశించారు. రామాయపట్నం, కృష్ణపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్‌వే పోర్టు, మూలపేట పోర్టులు అత్యంత కీలకమైనవని తెలిపారు.

పాఠశాల విద్యమీద సమీక్ష నిర్వహించారు. డ్రాపవుట్లపై సిఎం అధికారులను ప్రశ్నించారు. భోజన మెనూ విషయంలో లోటు రాకూడదని పేర్కొన్నారు. నాలెడ్జ్ విషయంలో తెలుగు పిల్లలు నెంబర్‌వన్‌గా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ఉండాలని, భవిష్యత్‌కు అనుగుణంగా కరిక్యులమ్ మార్చాలని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్, స్కిల్, ఎంప్లాయిమెంట్ మధ్య బ్యాలెన్స్ ఉండాలని, ఒకేషన్ మీద ఫోకస్ పెట్టాలని తెలిపారు. తహశీల్దార్లు వారి డిజిటల్ లాకర్లను ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఇస్తున్నారని, ఇక ముందు ఇలా ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఆర్‌పి సిసోడియా చెప్పగా, దీనిపై సిఎం స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని, అక్రమాలను సహించేది లేదని స్పష్టం చేశారు. అలాగే ఎక్సైజ్ అమ్మకాలు డిజిటల్ చేయకుండా నిర్వహించడంపై సిఐడి విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం నాణ్యమైన మద్యం సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇసుక విషయంలోనూ అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. గంజాయి, మత్తుపదార్థాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ఆరునెలలుగా రాష్ట్రంలో నేరాలు తగ్గాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సిసిటివి సర్వేలెన్స్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని, వాటిని మరింత మెరుగుదల చేయాలని సూచించారు. దీనిపై డిజిపి ద్వారకా తిరుమలరావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు చెప్పిన వివరాలపై సిఎం కొంత అసహనం వ్యక్తం చేశారు. తొలిరోజు చెప్పినా రెండోరోజు కూడా అస్పష్ట వివరాలతో వచ్చారని, మరోసారి

మిగతా 7లో

జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఓకే

- ఈ సమావేశాల్లోనే బిల్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఫెడరలిజాన్ని మంటగలిపే వివాదాస్పద జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది.' ఒకే దేశం...ఒకే ఎన్నిక' అన్న ఆర్భాటపు నినాదం మాటున జమిలి ఎన్నికలను బలవంతంగా రుద్దాలని కేంద్రంలోని బిజెపి ప్రయత్నిస్తోంది. ఈ ముసాయిదా బిల్లును ప్రస్తుత సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన తరువాత, దానిని సంబంధిత పార్లమెంటరీ స్థాయీ సంఘానికి పంపే అవకాశం ఉంది. ఈ అంశంపై వివిధ రాష్ట్రాల శాసనసభల స్వీకర్లను సంప్రదించేందుకు ప్రభుత్వం సుముఖత తెలిపింది. జమిలి ఎన్నికలకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ చేసిన సిఫార్సులను ఇంతకు ముందే క్యాబినెట్ ఆమోదించింది.

గుకేశ్ నయా చరిత్ర

- 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్
- చివరి రౌండ్‌లో లిరెన్‌పై గెలుపు
- భారత్‌నుంచి టైటిల్ నెగ్గిన రెండో గ్రాండ్‌మాస్టర్

స్విట్జర్లాండ్: భారత యువ చెస్ సంచలనం దొమ్మరాజు గుకేశ్ ప్రపంచ చెస్ చరిత్రలో కొత్త చరిత్ర లిఖించాడు. 18ఏళ్ల వయసులోనే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించిన తొలి గ్రాండ్ మాస్టర్‌గా రికార్డుపుటల్లోకెక్కాడు. గురువారం జరిగిన నిర్ణయాత్మక 14వ, చివరి రౌండ్ గేమ్‌లో 32ఏళ్ల చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లిరెన్‌కు చెక్ పెట్టాడు. ఈ గేమ్‌లో గుకేశ్ నల్లపావులతో ఆడినా... తెల్లపావులతో బలమైన డింగ్‌ను చిత్తుచేయడం విశేషం. దీంతో 7.5-6.5పాయింట్లతో విజేతగా నిలిచాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్ గేమ్ 58ఎత్తుల వరకు సాగింది. లిరెన్ ఎన్ఎఫ్-3తో గేమ్‌ను ప్రారంభించగా.. డి-5తో గుకేశ్ తన గేమ్‌ను మొదలుపెట్టాడు. గుకేశ్ టైటిల్ చేజిక్కించుకోవడంతో రష్యాకు చెందిన గ్యారీ కాస్పరోవ్(22ఏళ్లు) పేరున ఉన్న రికార్డు బద్దలైంది. అలాగే విశ్వనాథన్ ఆనంద్ తరువాత ఈ టైటిల్ గెలిచిన భారత రెండో గ్రాండ్ మాస్టర్ గుకేశ్ మాత్రమే. 2012లో విశ్వనాథ్ ఆనంద్ తొలిసారి ఈ టైటిల్‌ను సాధించగా.. ఐదుసార్లు విశ్వనాథన్ ఆనంద్ ఈ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

సిపిఎం అభినందనలు

ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించిన గుకేశ్‌కు సిపిఎం అభినందనలు తెలిపింది. అత్యంత పిన్న వయస్సులోనే చెస్ ఛాంపియన్‌గా నిలిచినందుకు సోషల్ మీడియా ద్వారా సిపిఎం అభినందించింది. ఈ విజయం లక్షలాది మంది యువకులకు ప్రేరణగా నిలుస్తుందని, గుకేశ్ ప్రజ్ఞను, సంకల్పాన్ని ప్రత్యేకంగా అభినందించింది.

కొత్త వ్యాజ్యాలు స్వీకరించొద్దు

- సర్వేలు, మధ్యంతర ఆదేశాలు వద్దు
- ప్రార్థనా స్థలాల చట్టంపై దిగువ కోర్టులకు సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల యాజమాన్యం, హక్కులను సవాలు చేస్తూ దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించవద్దని సుప్రీంకోర్టు గురువారం దేశంలోని న్యాయస్థానాలన్నింటినీ ఆదేశించింది. 'తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ కొత్తగా వ్యాజ్యాలు నమోదు చేయవద్దు. ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దు. ఇప్పటికే పెండింగులో ఉన్న పిటిషన్లకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులు లేదా తుది ఆదేశాలు ఇవ్వకూడదు. సర్వేలు జరపాల్సిందిగా ఆదేశించకూడదు' అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు వారణాసిలోని జ్ఞానవాపి వివాదం, మధురలోని కృష్ణ జన్మభూమి వివాదం సహా పలు ప్రార్థనా స్థలాలకు కూడా వర్తిస్తాయి. ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ దేశంలోని కనీసం పది కోర్టుల్లో వ్యాజ్యాలు పెండింగులో ఉన్నాయని కోర్టు దృష్టికి వచ్చింది. 1991వ సంవత్సరపు ప్రార్థనా స్థలాల చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు రిట్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలో జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే.

'ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సి ఉంది. చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 4ను పరిశీలించాలని మేము అంటుంటే ఇతర కోర్టులు

మిగతా 7లో

వైసిపికి ముత్తంశెట్టి, గ్రంధి రాజీనామా

- వలంటీర్లే అంతా నడిపించారు : అవంతి
- కార్యకర్తలను పట్టించుకోని జగన్ : శ్రీనివాస్

6

ఆక్వాపై విద్యుత్ పిడుగు

- ఒక్కో కనెక్షన్‌పై మరోసారి సర్దుబాటు ఛార్జీలు
- వినియోగంలోలేని సర్వీసులకూ అధిక బిల్లులు
- కృష్ణా జిల్లా ఎస్ఇ పరిధిలో ఈ నెల రూ.3.12 కోట్ల భారం

5

రాజధానిలో 'బ్యాంకు' షరతులు

- కొత్తగా తీసుకునే భూములకు వర్తింపు
- రిటర్నబుల్ ప్లాట్లు సేకరించే అవకాశం
- 'రీసెటిల్‌మెంట్ పాలసీ' ముసాయిదా రూపకల్పన

Coordination with World Bank-ADB

5.13 In order to coordinate with APCRDA, ADC, district administration and other stakeholders and manage project related impacts, surveys, studies, monitor implementation and interact with World Bank-ADB,and other multi-lateral and national agencies, the Additional Commissioner, CRDA will be the nodal authority. He will be assisted by the following officers:

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి కోసం ఇప్పటికే వేలాది ఎకరాల భూములను సేకరించిన సిఆర్‌డిఎ ఆ ప్రక్రియను కొనసాగించనుంది. అంతేకాదు, కొత్తగా తీసుకోనున్న భూములకు ప్రపంచ బ్యాంకు షరతులను వర్తింపచేయనుంది. తాజాగా రూపొందించిన రీ సెటిల్‌మెంట్ పాలసీ ముసాయిదాలో ఈ విషయాన్ని సిఆర్‌డిఎ పేర్కొంది."ప్రపంచబ్యాంకు - ఎడిబి నిబంధనలు" అని స్పష్టంగా ప్రస్తావించింది. రాజధానిలో అభివృద్ధి పనుల కోసం ప్రపంచబ్యాంకు, ఎడిబి నుండి అప్పు తీసుకున్న నేపథ్యంలో నిబంధనల అమల్లో భాగంగా అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఐయుడిపి)ని ప్రకటించింది. దీనిలో ఇక ముందు చేపట్టబోయే ప్రాజెక్టులకు తీసుకోవాల్సిన భూమిని వీలైనంత తక్కువ ఖర్చులో చర్చల ద్వారా సేకరించనున్నట్లు పేర్కొంది. ప్రపంచబ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు అప్పు ఇస్తున్న నేపథ్యంలో వాటి నిబంధనలకు అనుగుణంగా ఈ రీసెటిల్‌మెంట్ పాలసీని తయారు చేసినట్లు పేర్కొంది. కొత్తగా చేపట్టబోయే ప్రాజెక్టుల్లో గ్రామకంఠాలు, నిర్మాణాలు ఏమైనా ఉంటే వాటికి ఎలాంటి పరిహారం అందించాలనే అంశాన్ని అందులో పొందుపరిచారు. పూలింగ్‌లో భాగంగా రైతులకు ఇయ్యవలసిన రిటర్నబుల్ ప్లాట్ల అంశానికీ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. వాటికి పరిహారం ఇవ్వాల్సిన తీరును పేర్కొన్నారు. వీలైనంత తక్కువ ఖర్చులో వీటిని తీసుకోవాలంటూ ప్రపంచబ్యాంకు ఆదేశిత విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

రైతుల్లో ఆందోళన

ఇప్పటికే కావాల్సినంత భూమి తీసుకున్న తరువాత కొత్తగా ఈ పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఏముందనే అంశంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఎవరూ కోర్టులకు వెళ్లకుండా గ్రామాలు, నిర్మాణాలు వేటిని తీసుకోవాలన్నా తేలికగా తీసుకునే విధంగా ఈ నిబంధనలు రూపొందించారని, అసలు దీని అవసరం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పూలింగు, భూసేకరణ, చర్చల పద్ధతులు అమలు చేసి ఇప్పుడు కొత్తగా ఈ విధానం దేనికని వారు అడుగుతున్నారు. కొత్తగా తీసుకొచ్చిన రీసెటిల్‌మెంట్ పాలసీలో రిటర్నబుల్ ప్లాట్ల అంశాన్ని ప్రస్తావించడం రైతాంగంలో చర్చనీయాంశంగా మారింది. డ్రాఫ్ట్ పాలసీపై నిబంధనల మేరకు ప్రభుత్వం సభలు ఏర్పాటు చేయనుంది. ముఖ్యమైన వ్యక్తులు, ప్రాజెక్టు ప్రభావిత ప్రజలు(పిఎపి), ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు(పిఎఎఫ్)లు, మహిళలతో ఈ సమావేశాలు నిర్వహించాలని ముసాయిదాలో పేర్కొన్నారు. ప్రాజెక్టు ప్రభావిత ప్రజలు అని, అదీ ముఖ్యంగా రాజధాని పరిధిని ప్రస్తావించడంతో ఏ గ్రామాలపై దీని ప్రభావం పడుతోందనే ఆందోళనతో రైతులు ఉన్నారు.

12 మంది మావోయిస్టుల కాల్చివేత



- నారాయణపూర్-బీజాపూర్ జిల్లాల సరిహద్దులో ఘటన
- హోంమంత్రి అమిత్‌షా పర్యటనకు ముందే కాల్పులు

చర్ల : ఛత్తీస్‌గఢ్ అబుజ్‌మడ్ అడవులు మరోసారి రక్తసిక్తమయ్యాయి. అటు దంతేవాడ జిల్లా ఇటు బీజాపూర్ జిల్లా సరిహద్దులోని అబుజ్‌మడ్ దండకారణ్యం రేఖ వాయ గ్రామ సమీపంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు దంతేవాడ ఎస్పీ గౌరవరై తెలిపారు. ఈ నెల 15న కేంద్రహోం శాఖమంత్రి అమిత్‌షా బస్తర్ పర్యటనకు ముందే ఈ కాల్పులు జరగటం చర్చనీయాంశంగా మారింది. ఎస్‌పి గురువారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని దక్షిణ అంబూజ్‌మడ్ అడవుల్లో ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన 40 నుంచి 50 మంది పెద్ద క్యాడర్ మావోయిస్టుల ఉనికి ఉన్నట్టు సమాచారం అందింది. దీంతో దంతేవాడ, నారాయణ పూర్, కొండగావ్, బస్తర్ జిల్లాలకు చెందిన సైనికులు, డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు అడవిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరంగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 12మంది మావోయిస్టులు మృతి చెందినట్టు ఎస్పీ ధ్రువీకరించారు. కాంగ్రెస్ హయాంలో మరణించిన మావోయిస్టుల సంఖ్య కంటే, బిజెపి ప్రభుత్వ హయాంలో కేవలం ఒక ఏడాదిలోనే 220 మంది మావోయిస్టులు హతమయ్యారు.

అమిత్‌షా పర్యటనకు ముందు ఎదురు కాల్పులు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈనెల 15న బస్తర్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ముందస్తుగా భద్రతా బలగాలను దింపారు. మాద్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. వేయి మందికి పైగా సైనికులను ఆపరేషన్ కోసం రప్పించారు. మావోయిస్టులు సమావేశమైన ప్రాంతాన్ని చుట్టుముట్టారు. వారి మధ్య జరిగిన ఎదురు కాల్పులతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైందని స్థానికులు తెలిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం మంత్రి విజయ్ శర్మ మాట్లాడుతూ మావోయిస్టులను నియంత్రించే చర్యలు కొనసాగుతాయని చెప్పారు.

అదాని లబ్ధి మాని వినియోగదార్లకు మేలు చేయండి

ముఖ్యమంత్రికి ఇఎఎస్ శర్మ సూచన


ప్రజాశక్తి-అమరావతి

సౌర విద్యుత్ కొనుగోలులో అదానికి లాభాలు ఇచ్చే బదులు, ఆ లాభాలను వినియోగదారులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్ శర్మ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి గురువారం ఆయన ఒక లేఖ రాశారు. సోలార్ కుంభకోణాన్ని దృష్టిలో ఉంచుకుని గత ప్రభుత్వం అదానితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలంటూ కొద్ది రోజుల క్రితం రాసిన లేఖను ఆయన ప్రస్తావించారు. ఆ లేఖపై ఇప్పటివరకు స్పందించకపోవడమే కాక, అదానితో చేసుకున్న ఒప్పందం గడువును పొడిగించడం ఆశ్చర్యాన్ని, బాధను కలిగించిందని పేర్కొన్నారు. ఏ కారణం వల్లనో అదానితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేయడానికి ప్రభుత్వం సంకోచిస్తున్నట్లు కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అదాని ఒప్పందాన్ని రద్దు చేయాలని తాజా లేఖలోనూ ఆయన సిఎంను కోరారు. అదాని ఒప్పందం వల్ల కలిగే భారాన్ని వినియోగదారులపై రుద్దే బదులు, ఆ సోలార్ ప్యానళ్లను కోట్లాదిమంది వినియోగదారుల ఇళ్లలో, రైతుల పొలాల్లో పెట్టాలని, అక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్‌ను వారి అవసరాలకుపోను మిగిలిన దానిని డిస్కామ్‌లకు గిట్టుబాటు ధరలకు 25 ఏళ్లపాటు అమ్మే అవకాశాన్ని కల్పించాలని సూచించారు. ఈ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటే, అదానికి వచ్చే లాభాలు వినియోగదారులకు లభించడంతోపాటు, వారికి మిగులు విద్యుత్‌ను అమ్మడం కారణంగా అదనపు ఆదాయం వచ్చే అవకాశం కలుగుతుందని తెలిపారు. అమెరికా ప్రభుత్వం ఈ దిశలో 1978లోనే పబ్లిక్ యుటిలిటి రెగ్యులేటరీ పోలీస్ యాక్ట్ (పర్పా)ను తీసుకువచ్చిందని ఇఎఎస్ శర్మ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆ చట్టం ప్రకారం వినియోగదారులు సోలార్ ఎలక్ట్రిసిటీని ఉత్పత్తిచేసి, వారి ఉపయోగాలకు పోనూ మిగిలిన దానిని డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు అమ్మే అవకాశాన్ని కలిగించారని తెలిపారు. ఇతర కంపెనీల నుండి కొనే అత్యంత ఖరీదైన ధరకే వినియోగదారులనుండి కూడా కొనుగోలు చేయాలన్న షరతును ఆ చట్టంలో అమెరికా ప్రభుత్వం విధించిందని తెలిపారు. ఈ తరహాలోనే రాష్ట్రంలోనూ నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. అదాని విద్యుత్‌ను కొనుగోలు చేయడంలో వినియోగదారులు భరించాల్సిన ధరకు సమానంగా వారి వద్దనుండి డిస్కమ్‌లు మిగులు విద్యుత్‌ను కొనుగోలు చేసేలా షరతు విధించాలని ఆయన సూచించారు. అప్పుడే, రాష్ట్రంలో సోలార్ ఉత్పత్తి వికేంద్రీకృతమవుతుందని తెలిపారు. సెకి ఒప్పందం ద్వారా వినియోగదారులపై పడిన భారానికి తగిన నష్టపరిహారాన్ని

మిగతా 7లో

ఫెడరలిజానికి ప్రతీక కేరళ,తమిళనాడు

పెరియార్ స్మారక చిహ్నం ప్రారంభోత్సవంలో పినరయి విజయన్, స్టాలిన్



వైకోమ్ : రాజ్యాంగం ప్రబోధించిన సహకార సమాఖ్య వాదానికి కేరళ, తమిళనాడు నిజమైన ఉదాహరణ అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. గురువారం కేరళలోని కొట్టాయం జిల్లాలో వైకోమ్ వద్ద పునర్మించిన తన్తై పెరియార్‌గా ప్రసిద్ధిగాంచిన ఇవి రామస్వామి నాయకర్ స్మారకాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు విజయన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా ద్రావిడర్ కజగం అధ్యక్షులు కె.వీరమణి పాల్గొన్నారు. ఈ సభనుద్దేశించి విజయన్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల మధ్య ఉండాల్సిన పరస్పర సహకారం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. సహకారం సమాఖ్య వాదానికి ఇదొక నిలువెత్తు నిదర్శనమన్నారు. ప్రస్తుతం ఆర్థిక స్వయంప్రతిపత్తితో సహా రాష్ట్రాల హక్కులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి సహకారం మరింతగా పెంపొందాలని పిలుపునిచ్చారు. 'వైకోమ్ సత్యాగ్రహ సమయంలో కేరళ, తమిళనాడు రాష్ట్రాలు సరిహద్దులు దాటి సహజీవనం, సహకారాన్ని అందిపుచ్చుకున్నాయి. ఆ స్ఫూర్తిని రెండు రాష్ట్రాలు నేటికీ కొనసాగిస్తున్నాయి. వ్యక్తుల ఆత్మగౌరవం కోసం పెరియార్ నిలబడితే, రాష్ట్రాల ఆత్మగౌరవం కోసం నిలబడాలని నేటి తరం కోరుతుంది' అని విజయన్ తెలిపారు. ఈ సభలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ వైకోమ్ సత్యాగ్రహం యొక్క చారిత్రాత్మక ప్రాముఖ్యతను గుర్తు చేశారు. భారతదేశంలో జరిగిన అనేక సామాజిక సంస్కరణల ఉద్యమాలకు వైకోమ్ సత్యాగ్రహం మూలంగా నిలిచిందని తెలిపారు. 'వైకోమ్ విజయం ఒంటరి విజయం కాదు. అనేక ప్రముఖ విజయాలకు ఇది నాంది పలికింది. అన్ని రంగాల్లోనూ నిరంతర విజయాన్ని సాధించడానికి మనం ప్రయత్నాలతో స్థిరంగా ఉందాం. ఎలాంటి అడ్డంకులు ఎదురైనా వాటి అధిగమిద్దాం. ఎన్ని కష్టాలు వచ్చినా సమసమాజాన్ని ఏర్పాటు చేద్దాం' అని స్టాలిన్ పేర్కొన్నారు. తమిళనాడు, కేరళల భాగస్వామ్య దార్శనికతతో సమ సమాజాన్ని సృష్టించాలని పునరుద్ఘాటించారు. భవిష్యత్‌లోనూ రెండు రాష్ట్రాల మధ్య సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు. స్మారక చిహ్నాన్ని స్థాపించి, తరువాత పునరుద్ధరించినందుకు కేరళ ప్రభుత్వానికి స్టాలిన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యమంలో వైకోమ్ అవార్డు గ్రహీత, కన్నడ రచయిత దేవనూర మహదేవన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేరళ మంత్రులు విఎన్ వాసవన్, సజి చెరైన్, తమిళనాడు మంత్రులు ఇవి వేలు, ఎంపి స్వామినాథన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. గురువారం ముందుగా వైకోమ్ వీధుల్లో స్టాలిన్ పర్యటించారు. ఈ సందర్భంగా స్టాలిన్‌ను చూడ్డానికి ప్రజలు గుమిగూడారు. కాగా, ఈ ఏడాది ఏప్రిల్‌లోనూ వైకోమ్ సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాలను ఇద్దరు ముఖ్యమంత్రులు సంయుక్తంగా ప్రారంభించారు.

ట్రిపుల్ ఐటి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఎచ్చెర్ల



ప్రవీణ్ నాయక్

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో ఇంజనీరింగ్ విద్యార్థి బుధవారం అర్ధరాత్రి మూడంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలంలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంకు చెందిన ప్రవీణ్ నాయక్ (19) సివిల్ ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. బుధవారం రాత్రి వరకు తోటి విద్యార్థులతో వసతి గృహంలో కలిసి మెలిసి ఉన్న ప్రవీణ్, అందరూ నిద్రించాక భవనం పైనుంచి దూకారు. తీవ్ర గాయాలపాలైన ప్రవీణ్‌ను శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మరణించారు. డిఎస్‌పి సిహెచ్.వివేకానంద్, సిఐ అవతారాం, ఎస్ఐ సందీప్ కుమార్, తహశీల్దార్ ఎ.సింహాచలం ఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు వసతిగృహానికి చేరుకుని ఘటనా వివరాలను తెలుసుకున్నారు.

సంపాదకీయం


అ'న్యాయ' వ్యాఖ్యలు!

అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ సమావేశంలో పాల్గొనటమే కాక, ఆ సందర్భంగా చేసిన పక్షపాత, అన్యాయపూరిత వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం. హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న వ్యక్తి రాజ్యాంగ స్ఫూర్తికి, భారతీయ శిక్షాస్మృతి సూత్రాలకు కట్టుబడి వ్యవహరించాలి. కానీ, నియమ నిబంధనలకు నీళ్లొదిలి, ఒక మతానికి అనుకూలంగా మాట్లాడడం, మరో మతాన్ని కించపరిచే, ద్వేషించే వ్యాఖ్యలు చేయడం కూడని పని. శేఖర్ కుమార్ యాదవ్ ఒక సాధారణ వ్యక్తో, ఒక మత సంస్థకు నాయకుడో అయివుంటే వేరే విషయం. ఆయన భారత రాజ్యాంగానికి లోబడిన విచక్షణతో, విలువలతో విధులను నిర్వహించాల్సిన ఉన్నత పదవిలో ఉన్నారు. తన ముందుకొచ్చిన వ్యాజ్యంలోని సాక్ష్యాధారాలను పరిగణించి, చట్టాల నిర్దేశాన్ని అనుసరించి, భారత రాజ్యాంగ స్ఫూర్తిని తలదాల్చి, తీర్పులివ్వాల్సిన గురుతర బాధ్యత ఆయనది. అలాంటి నిర్దేశిత విలువలను, విధానాలను తోసిపుచ్చి, వ్యక్తిగత ఇచ్ఛననుసరించి ప్రసంగాలు చేయడం ఎవరూ హర్షించనిది. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం... అసలు ఏం జరిగిందో ఆ వివరాలు కావాలంటూ అలహాబాద్ హైకోర్టును ఆదేశించటం మంచి పరిణామం.

ఈనెల ఎనిమిదో తేదీన అలహాబాద్ హైకోర్టులోని విహెచ్‌పి న్యాయవాదుల విభాగం అదే కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో జస్టిస్ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. విహెచ్‌పి ఒక మతాన్నే అజెండాగా తీసుకొని పనిచేస్తున్న సంస్థ. హిందూమతానికి సేవ పేరిట ఇతర మతాలను ద్వేషించటం, కించపరచటం వంటి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు బహిరంగంగానే పాల్పడుతోంది. దేశంలో అల్లర్లు సృష్టించటం, మత సామరస్యానికి భంగం కలిగించటం వంటి దుశ్చర్యలతో గతంలో ప్రభుత్వ నిషేధానికి గురైంది. సామరస్యమూ, సౌభ్రాతృత్వ భావనలూ లేని అలాంటి సంస్థ కార్యకలాపాల్లో న్యాయమూర్తి హోదాలో పాల్గొనటమే అభ్యంతరకరం. జస్టిస్ శేఖర్ యాదవ్ ఆ సమావేశంలో పాల్గొనటమే కాకుండా– రాజ్యాంగ విరుద్ధమైన వ్యాఖ్యానాలు చేశారు. చట్టం మెజారిటీ మతస్తుల భావాలకు అనుగుణంగా నడుస్తుందని, ఇతర మతాల వారు వారి పిల్లలను చిన్నప్పటినుంచి హింసాప్రవృత్తి పెరిగేలా పెంచుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ మాటలు న్యాయసంహిత స్ఫూర్తికి విరుద్ధం మాత్రమే కాదు; సాధారణ అర్థంలో కూడా న్యాయబద్ధం కానివి. పూర్తిగా ఒక పక్షం వహించి, మరో పక్షాన్ని ద్వేషించే మనస్తత్వంతో కూడినవి. ఒక న్యాయమూర్తి హోదాలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనకూడనివి.

జస్టిస్ శేఖర్ యాదవ్ అసంబద్ధంగా. ఏకపక్షంగా మాట్లాడడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఒక కేసులో నిందితుడికి బెయిలును నిరాకరిస్తూ, 'ఆవు ఆక్సిజనును పీల్చి, తిరిగి ఆక్సిజన్‌ను వదిలే ఏకైక జంతువు' అంటూ వ్యాఖ్యానించారు. సత్యాసత్యాల పరిశీలన, శాస్త్రీయ నిరూపణల ఆవశ్యకత లేకుండానే ఇలాంటి వ్యాఖ్యలు చేయటం ఏమిటని అప్పట్లో పెద్ద చర్చే నడిచింది. ఈమధ్య కాలంలో ఇంకొందరు న్యాయమూర్తులు కూడా వ్యాజ్యాల్లోని నిజాలతో, నిర్ధారణలతో సంబంధం లేకుండా తమ వ్యక్తిగత నమ్మకాలను, అభిప్రాయాలనూ వ్యాఖ్యలుగా జోడించటం పరిపాటి అయింది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత హిందూత్వ అనుకూల వ్యాఖ్యలు చేయడం, మనుస్మృతి గొప్పదంటూ తలకెత్తుకోవడం కనిపిస్తోంది. న్యాయసూత్రాలతో సంబంధం లేకుండా న్యాయమూర్తులు ఏదోఒక పక్షం వైపు, వాదం వైపు నిలబడతారని బాహటంగానే తెలిసి వచ్చాక, వారి నుంచి నిష్పాక్షిక దృష్టిని, న్యాయాన్ని ఎలా ఆశించగలమన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఇప్పటికే వివిధ సందర్భాల్లో విలువలకు భిన్నమైన తీర్పులతో సంశయాలను రేకెత్తిస్తున్న న్యాయస్థానాలకు జస్టిస్ శేఖర్ యాదవ్ వంటి వారి తీరు మాయని మచ్చ. ఇలాంటి వ్యక్తులు న్యాయపీఠాలపై ఉంటే బాధితులకు న్యాయం దక్కుతుందన్న ఆశ సన్నగిల్లిపోతుంది. కాబట్టి సదరు న్యాయమూర్తిపై తగిన చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సిపిఎం లేఖ రాయడం సమంజసమైన చర్య. దరిమిలా జస్టిస్ శేఖర్ యాదవ్ ప్రసంగానికి సంబంధించిన అన్ని వివరాలూ పంపాలని సుప్రీంకోర్టు ఆదేశించటం సంతోషకరం. ఈ ధోరణుల పట్ల అత్యున్నత న్యాయస్థానం సమగ్ర పరిశీలన జరిపి, తగిన మార్గదర్శకాలు జారీ చేయాలి. న్యాయవ్యవస్థపై నమ్మకం సడలిపోకుండా చూడాలి.

మహనీయుల మాట



**మనం కోరుకున్న లక్ష్యం చేరుకోవాలంటే
కేవలం లక్ష్యం మాత్రమే కాదు.
చేరుకోవడానికి ఎంచుకున్న
దారి కూడా
సరైనదిగా ఉండాల్సిందే.**

- డా॥ రాజేంద్ర ప్రసాద్,
భారత ప్రథమ రాష్ట్రపతి.

వాటర్ రెగ్యులేటరీ కమిషన్

ఎవరి ప్రయోజనాల కోసం?

విశ్లేషణ



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పత్రంలో వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. గత కాలంలో చేపట్టిన చర్యలన్నీ ప్రతిపాదించింది. జీరో బడ్జెట్ వ్యవసాయాన్ని చేపట్టాలని పేర్కొంది. వ్యవసాయంలో కంపెనీ విత్తనాలు, రసాయన ఎరువులు, ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలు ప్రవేశించిన తరువాత పెట్టుబడి లేని వ్యవసాయం అంటే ఆత్మవంచన మాత్రమే. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించింది. ఇది సాగునీటి రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి మార్గం. కొత్త రెగ్యులేటరీ కమిషన్ రైతులపైన, గృహ అవసరాల పైన, మంచినీటి కుళాయిల పైన ఎటువంటి భారాలు వేస్తుందో చూడాలి. భవిష్యత్తులో నీటి వ్యవస్థ ధనార్థుల చేతుల్లోకి వెళ్లడం, పేద రైతులకు భారంగా మారడం తథ్యంగా వుంది. రైతులు, పేదలు మేల్కొనాల్సి ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం 2024 వాటర్ పాలసీ పత్రం విడుదల చేసింది. ఆ పత్రంలో రాష్ట్రంలో నీటి లభ్యత, నీటి వనరులు, నీటి అవసరాలు, నీటి వినియోగం ప్రాధాన్యతలు, నీటిని నిల్వ చేయడం, వృధాను అరికట్టడం, పొదుపు చేయడం గురించి వివరంగా పేర్కొంది. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని పేర్కొంది. సాగునీటి వనరులను ఆక్రమణల నుండి కాపాడాల్సిన అవసరాన్ని, సాగునీటిని పొదుపుగా వాడడాన్ని, అందుకు జీరో బడ్జెట్ నేచురల్ ఫామింగ్ అవసరాన్ని చెప్పింది. అంతిమంగా ఆంధ్రప్రదేశ్ వాటర్ రిసోర్సెస్ రెగ్యులేటరీ కమిషన్ (ఎ.పి.డబ్ల్యు.ఆర్.ఆర్.సి) ఏర్పాటు చేయాలని పేర్కొంది.

అయితే పైన పేర్కొన్న విధానాలు కొత్తగా కనిపెట్టినవి కావు. ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో, సరళీకరణ విధానాలలో భాగంగా 1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వమే ఆంధ్రప్రదేశ్ వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యాక్ట్ నెంబర్ 12 / 1977 చేసింది. ఆ చట్టాన్ని అనుసరించి నీటి పారుదల రంగంలో మూడు చర్యలు చేపట్టింది.



వై. కేశవరావు

1. సాగునీటి కాలువలకు మీటర్లు ఏర్పాటు చేసి, వాటర్ రీడింగ్ ప్రకారం నీటి చార్జీలు వసూలు చేయాలని నిర్ణయించింది. 2. భూగర్భ జలాలను పెంచడం కోసం ఇంకుడు గుంటలు, కాంటూర్ కందకాలు తవ్వడం, చెక్ డాములు నిర్మించడం. 3. సాగునీటి పర్యవేక్షణకు సాగునీటి సంఘాలు ఏర్పాటు చేయడం.

ఆనాటి అనుభవాలను ఒకసారి మననం చేసుకోవడం అవసరం. భూగర్భ జలాలను పెంపొందించాలని, అందుకుగాను ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంట తవ్వాలని, ప్రతి రైతు చేలో ఇంకుడు గుంటలు తవ్వాలని ఆదేశించింది. కొండలపై కురిసిన వర్షం నీరు సరాసరి కాంటూర్ కందకాల ద్వారా భూగర్భంలోకి పంపిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. కొండల చుట్టూ కోట్లాది ధనం ఖర్చు చేసి కాంటూర్ కందకాలు తవ్వించారు. అనుభవం ఏమి చెప్పింది? ప్రతి గ్రామాన్ని ఆనుకొని ఊర చెరువు లేదా ఊర కుంటలు ఉంటాయి. ఆ గ్రామంలో కురిసిన వర్షపు నీరు మొత్తం చెరువులలోకి చేరేవి. కొండల చుట్టూ ఉన్న వాగుల ఆధారంగా సాగునీటి చెరువుల నిర్మాణం జరిగేది. కొండలపై కురిసిన వానలకు ఆ చెరువులు ఏటా రెండు మూడుసార్లు నీటితో నిండేవి. ఇంకుడు గుంటలు, కాంటూర్ కందకాలు ఏర్పాటు చేయడంతో చెరువులకు నీరు చేరడం తగ్గిపోయింది. వందల కోట్లు ఖర్చు అయ్యింది కానీ సాగునీటి వ్యవస్థకు నష్టం కలిగింది.

కృష్ణా డెల్టాలో సాగునీటి కాలువలకు నీటి మీటర్లు ఏర్పాటు చేశారు. మీటర్ల రీడింగ్ ప్రకారం నీటి చార్జీలు వసూలు చేయాలని పేర్కొన్నారు. మీటర్ల తంతు చూడడానికి దేశ విదేశీ ప్రతినిధుల రాకపోకలు, ముఖ్యమంత్రికి మెచ్చుకోళ్ళు గొప్పగా సాగాయి. ఏ రైతుకు, ఎన్ని ఎకరాలకు, ఏ పంటకు ఎంత నీరు ఇచ్చారు? ఎలా లెక్కిస్తారనే ప్రశ్నలు ఉదయించాయి. రైతాంగంలో అలజడులు రావడంతో అంతటితో నీటి మీటర్ల కథ ముగిసిపోయింది.

సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటికే చాలా ఖర్చు చేశామని ఇంకా ఖర్చు చేయడం సాధ్యం కాదని, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటించారు. ఇకపై సాగునీటి ప్రాజెక్టును బిల్డ్, ఆపరేట్ అండ్ టాన్స్‌ఫర్ (బి.ఓ.టి) విధానంపై నిర్మిస్తామని పేర్కొన్నారు. పులిచింతల ప్రాజెక్టు కార్యాలయాన్ని మూసివేశారు. ఎక్కడ ఏ కాంట్రాక్టర్లూ ముందుకు వచ్చిన దాఖలాలు లేవు. ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే నిలిచిపోయాయి. ఒక ప్రముఖ కాంట్రాక్టరును పులిచింతల ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టమని కోరగా 'ట్రంక్ రోడ్లలో టోల్‌గేట్ కట్టి వసూలు చేసుకోవడం సులభం. సాగునీటి కాలువకు వసూలు చేయడం ఎలా సాధ్యం? ఇది మతి లేని పథకం' అన్నారు.

ఈ కాలంలో సాగునీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలు ఏర్పరిచింది. మొత్తం సాగునీటి వ్యవస్థను ఈ కమిటీలు అజమాయిషీ చేస్తాయని చెప్పింది. సాగునీటి వ్యవస్థపై రైతులు అజమాయిషీ కల్పించడం మంచిదైనప్పటికీ, నిర్వహణ బాధ్యత అందుకు అవసరమైన నీటి చార్జీలు వసూలు చేయడం సరైంది కాదని తేలింది. ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యతను సంఘాలకు అప్పగించింది. రైతులకు భారంగా తయారయ్యాయి. ఎక్కువ భాగం మూతపడ్డాయి.

ఇటీవల ఇంటర్నేషనల్ లా రీసెర్చ్ సెంటర్ వారు వీటిని పరిశీలించి అనేక విషయాలు చెప్పారు. నీటిని సాధారణ వస్తువుగా పరిగణించరాదని, ఆర్థికపరమైన వస్తువుగా పరిగణించాలని ప్రపంచ బ్యాంకు చెప్పింది. రైతులు వినియోగించుకునే నీటిపై సప్లయ్ కాస్ట్, ఎకనామిక్ కాస్ట్, ఫుల్ కాస్ట్ వసూలు చేయాలని చెప్పింది. అంటే ప్రాజెక్టు నిర్మాణ నిర్వహణ, అరుగుదల, నీటి సరఫరా వృధా తదితర మొత్తం ఖర్చు వసూలు చేయాలని సూచించింది. ఇవన్నీ సమగ్రంగా అమలు చేయాలంటే పూర్తి స్వతంత్ర బాధ్యతలు కలిగిన స్వతంత్ర సంస్థలు ఏర్పాటు చేయాలని ప్రపంచ బ్యాంక్ చెబుతుంది. ఈ సంస్థల్లో బ్యూరోక్రసీ పెరిగిపోయే అవకాశం ఉందని, నీటి వనరులు ధనవంతులు చేతిలోకి వెళ్లిపోతాయని పేద రైతులుకు భారంగా తయారవుతాయని ఇంటర్నేషనల్ లా రీసెర్స్ సెంటర్ నివేదిక చెప్పింది.

ఇప్పటికే విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ పని చేస్తున్నది. రెగ్యులేటరీ కమిషన్ వినియోగదారులపై ఎటువంటి భారాలు వేస్తుందో ప్రజలు చూస్తున్నారు. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, విద్యుత్ డ్యూటీ, ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు వంటి పేర్లతో సామాన్య గృహ వినియోగదారులపై మోయలేని భారాలు మోపుతున్నది. రాష్ట్రంలోని మొత్తం వ్యవసాయ, గృహ, వ్యాపార వినియోగదారులందరికి స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు సిద్ధం చేసింది. స్మార్ట్ మీటర్ల భారం కూడా వినియోగదారులపైనే వేస్తుంది. ఇంకా ఎన్ని కొత్త కొత్త భారాలు పడతాయోనని వినియోగదారులు భయపడే పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పత్రంలో వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. గత కాలంలో చేపట్టిన చర్యలన్నీ ప్రతిపాదించింది. జీరో బడ్జెట్ వ్యవసాయాన్ని చేపట్టాలని పేర్కొంది. వృద్ధులైన రైతులు దున్నకుండా పంట వేస్తే కొయ్యకుండా పండుతుందని నానుడిగా చెప్పేవారు. వ్యవసాయంలో కంపెనీ విత్తనాలు, రసాయన ఎరువులు, ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలు ప్రవేశించిన తరువాత పెట్టుబడి లేని వ్యవసాయం అంటే ఆత్మవంచన మాత్రమే. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించింది. ఇది సాగునీటి రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించడానికి మార్గం. కొత్త రెగ్యులేటరీ కమిషన్ రైతులపైన, గృహ అవసరాల పైన, మంచినీటి కుళాయిల పైన ఎటువంటి భారాలు వేస్తుందో చూడాలి. భవిష్యత్తులో నీటి వ్యవస్థ ధనార్థుల చేతుల్లోకి వెళ్లడం, పేద రైతులకు భారంగా మారడం తథ్యంగా వుంది. రైతులు, పేదలు మేల్కొనాల్సి ఉంది.

/ వ్యాసకర్త రైతుసంఘం సీనియర్ నాయకులు/


రాజ్యాంగ విలువల్ని అర్థం చేసుకోవాలి

అభిప్రాయం

ఇది రాజ్యాంగ దినోత్సవానికి అమృతోత్సవ సంవత్సరం. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు నిండినట్లు. ఈ రాజ్యాంగం ఎంతో కాలం మనజాలదని నాటి ప్రపంచం భావించింది. ఒక వైపు దేశ విభజన జరిగి, మరో వైపు పేదరికం, నిరక్షరాస్యత, ప్రాంతీయ విభేదాలు పెచ్చరిల్లిన సమయంలో దేశ గమనాన్ని నిర్దేశిస్తూ రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడం కత్తి మీద సాము అయ్యింది. విభిన్న భావజాలాలు గల మేధావులు, దేశభక్తులు కలిగిన రాజ్యాంగ నిర్మాణ సభ, ముసాయిదా రాజ్యాంగ కమిటీ, డా. అంబేద్కర్ అధ్యక్షతన ఉత్తమమైన, ప్రపంచంలో పెద్దదైన లిఖిత రాజ్యాంగాన్ని అందించింది. పలుమార్లు లోతైన చర్చలు, దాదాపు రెండు వేల సవరణలు, తీవ్ర వాదోపవాదాలు జరిగినా చివరకు అందరి ఆమోదంతో అంతిమ ముసాయిదా తయారయ్యిందంటే దానికి కారణం ఆ పెద్దలు దేశ ప్రయోజనానికి, జాతి ప్రయోజనానికి పెద్ద పీట వేస్తూ ఒక్క తాటిపై రాగలగడం వల్లనే. ఆ కష్ట ఫలమే ఏడు దశాబ్దాల పాటుగా దేశాన్ని మెరుగైన సమాజంగా నడిచే దారి చూపుతోంది. ఆ స్ఫూర్తిని పాటిస్తూ నేడు పార్లమెంటు చర్చించాల్సింది రాజ్యాంగం ప్రాతిపదికగా దేశ ప్రయోజనాల్ని. పార్టీలు, సభ్యులు తమ భావజాలాన్ని ప్రాతినిధ్యం వహించినా, వాటికన్నా దేశానికి, ప్రజలకు మేలు చేసే వాటిపై ఏకాభిప్రాయానికి రావాలి. అదే గీటురాయి కావాలి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రాజ్యాంగ నిర్మాతలు భావించినట్టుగానే మన దేశానికి సూట్ అయ్యింది. చిన్న చిన్న సమస్యలున్నా విజయవంతంగా నడుస్తోంది. అయితే ఎన్నికల విధానం ధన ప్రభావంతో సామాన్యులకు అందకుండా తయారైంది. అంతర్గత ప్రజాస్వామ్యం, ఫిరాయింపులు తదితర అంశాలపై చర్చ జరగాలి. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం మరింత బలపడుతూ వస్తోంది. బలమైన కేంద్రం మంచిదే కానీ రాష్ట్రాల్ని బలహీనం చేస్తూ పాలన కేంద్రీకృతం కారాదు. ప్రాంతీయతత్వం తలెత్తే అవకాశం ఉంటుంది. ప్రభుత్వాలు చట్ట సభలకు జవాబుదారీ. కానీ చట్ట సభల్లో చర్చలే తగ్గిపోతున్నాయి. దొడ్డిదారిన పనులు చక్కబెట్టుకుంటున్నాయి. రాజ్యాంగ సంస్థలు, గవర్నర్, ఎన్నికల కమిషన్, స్పీకర్ కార్యాలయం లాంటివి అనుమానాలకు అతీతంగా, నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్నిసార్లు అలా జరగకపోయినా బాధ్యత వహించడం లేదు. న్యాయ స్థానాలు ప్రజల విశ్వాసాన్ని నిలుపుకోవడంలో ముందున్నాయి. కానీ న్యాయమూర్తుల నియామకాలు, కూర్పుల్లో సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించడం లేదు. ఇలా చెప్తూ పోతే ఎన్నో సవాళ్లు. అయినా లోతైన చర్చల ద్వారా పరిష్కారాలు దొరుకుతాయి. చూడాలే గానీ, వాటిని అధిగమించడానికి రాజ్యాంగం దారి చూపుతోంది. ప్రభువులైన ప్రజలు తమ అధికారాన్ని తెలుసుకోవాలి. తమకు రక్షణగా ఉన్న రాజ్యాంగం విలువని, దానిలోని విలువల్ని అర్థం చేసుకోవాలి. అందుకు పార్లమెంటులో చర్చ దోహదపడాలి.

- డా.డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, విజయనగరం.

వ్యాఖ్య



సిరియాలో అనిశ్చితి!

డిసెంబరు ఎనిమిదవ తేదీన అధ్యక్షుడు అసద్ పదవి నుంచి తప్పుకొని రష్యాలో ఆశ్రయం పొందటం, టర్కీ మద్దతు ఉన్న హయత్ తహ్రిర్ అల్ షామ్ (హెచ్.టి.ఎస్) సాయుధ బృందం అధికారాన్ని చేపట్టటంతో దశాబ్దాలుగా అంతర్యుద్ధంలో ఉన్న సిరియాలో మరో అధ్యాయం మొదలైంది. ఇప్పటికే చింపిన విస్తరిలా తలా ఒక ప్రాంతాన్ని అదుపులో ఉంచుకున్న శక్తుల పాత్ర ఏమిటో స్పష్టంగాక ముందే ఇజ్రాయిల్ మరోసారి దాడులకు తెగబడింది. అక్కడ అసలేం జరుగుతోందో వివరాలు బయటి ప్రపంచానికి తెలియటం లేదు. రకరకాల వ్యాఖ్యానాలు, వార్తలు వెలువడుతూ గందరగోళంలోకి నెడుతున్నాయి. పొంతన లేని ఈ సమాచారంలో ఏది నిజమో, ఏది కాదో వెంటనే నిర్ధారించటం కష్టం. కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వాన్ని నాలుగు రోజులు గడిచిన తరువాత కూడా ఏ దేశమూ గుర్తించలేదు. పశ్చిమాసియా, మధ్య ప్రాచ్యంలో భాగమైన సిరియాతో సరిహద్దులు కలిగి ఉన్న టర్కీ, ఆర్మీనియా, ఇరాన్, ఇరాక్, సిరియాలలో కర్దు తెగ నివసించే ప్రాంతాలతో కలిపి మధ్యలో కర్దిస్తాన్ ఏర్పాటు చేయాలన్నది అమెరికా దీర్ఘకాలిక ఎత్తుగడ. దాన్ని కేంద్రంగా చేసుకొని ఆ ప్రాంతం మీద పూర్తి అదుపు కలిగి ఉండాలని చూస్తున్నది. కర్దుల ప్రాంతాలలో కొన్ని న్యాయమైన సమస్యలున్న మాట నిజం. వాటికి స్వయంపాలిత ప్రాంతాల ఏర్పాటుతో సహా ఆ యా దేశాల పరిధిలో పరిష్కారం చూడాలన్నది ఒక అభిప్రాయం. ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యేక దేశ ఏర్పాటు కూడదని ఆ యా దేశాలు, ఏది ఏమైనా తమకు ఒక మాతృభూమి ఉండాలని కర్దులు దశాబ్దాల తరబడి సాయుధ పోరాటం చేస్తున్నారు, అణచివేతకు గురవుతున్నారు.

సిరియాలో తన పథకాన్ని అమలు చేసేందుకు కర్దులతో పాటు ఐ.ఎస్, ఆల్‌ఖైదా వంటి తీవ్రవాద సంస్థలను అమెరికా ప్రోత్సహిస్తున్నది. వందల కోట్ల డాలర్లు, ఆయుధాలను కుమ్మరిస్తున్నది. ఆ క్రమంలోనే సిరియాలో చమురు, గ్యాస్ నిల్వలు, పంటలు పండే ప్రాంతాలను ఫ్రీ సిరియన్ ఆర్మీ సాయుధుల పేరుతో అమెరికా ఆక్రమించటమేగాక అక్కడ మిలిటరీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసింది. తాజాగా అధికారంలోకి వచ్చిన హెచ్.టి.ఎస్ సాయుధులు టర్కీ మద్దతుతో ఎప్పటి నుంచో కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్నారు. మరోవైపు గోలన్ గుట్టల ప్రాంతాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించుకుంది. ఇటీవలి వరకు అధికారంలో ఉన్న అసద్ ప్రభుత్వ మిలిటరీ, మద్దతు ఇచ్చే సాయుధ బృందాల ఆధీనంలో రాజధాని డెమాస్కస్, తదితర ప్రాంతాలు ఉన్నాయి. అసద్‌కు రష్యా, ఇరాన్ దేశాలతో పాటు హిజ్బుల్లా సాయుధ సంస్థ మద్దతు ఉన్న సంగతి తెలిసిందే. హెచ్.టి.ఎస్‌ను ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. దాని నేత జొలానీని గతంలో అరెస్టు చేసి జైల్లో పెట్టింది. అతను గతంలో ఆల్‌ఖైదాలో ఉన్న మాట ఎంత నిజమో తరువాత దానితో విబేధించింది కూడా అంతే నిజం. అనేక ఛాందసవాద బృందాలను అంతమొందించినట్లు కూడా చెబుతారు. అమెరికా మద్దతు ఉన్న కర్దు తిరుగుబాటుదారులు, ఐఎస్ తీవ్రవాదులను టర్కీ వ్యతిరేకిస్తున్నది. సిరియాలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రకటన తప్ప ఇంకా అది కుదురుకోలేదు. ఇప్పటి వరకు అసద్ ప్రభుత్వాన్ని కూలదోయాలనే ఏకైక ఎజెండాతో పని చేసిన సంస్థలు ఇప్పుడు అధికారం కోసం కుమ్ములాడుకుంటాయా? పాలన సజావుగా సాగేందుకు అవకాశమిస్తాయా అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న. లిబియాలో తమను వ్యతిరేకించిన గడాఫీ సర్కార్‌ను కూలదోసేందుకు నాటో కూటమి అనేక సంస్థలను ప్రోత్సహించింది. ఇప్పుడవి తమలో తాము కుమ్ములాడుకుంటున్నాయి. సిరియాలో కూడా అదే జరుగుతుందా?

అసద్ రాజీనామా చేసి ప్రవాసం వెళ్లటం వెనుక ఒక అవగాహన ఉందంటూ కొందరు చెబుతున్నారు. ఆ కారణంగానే మిలిటరీ ఎలాంటి ప్రతిఘటన లేకుండా రాజధాని డమాస్కస్‌ను స్వాధీనం చేసుకొనేందుకు వీలు కల్పించిందని అంటున్నారు. తాము మద్దతు ఇస్తున్న సాయుధ సంస్థలకు సిరియాను స్వాధీనం చేసుకొనే సత్తా లేనందున అమెరికా కూడా చూసీ చూడనట్లు ఉందనేది మరొక అభిప్రాయం. అయితే అదే వాస్తవమైతే తాజాగా సిరియా మీద వందలాది వైమానిక దాడులు జరుపుతున్న ఇజ్రాయిల్ చర్య వెనుక అమెరికా హస్తం లేకుండా ఉంటుందా? సిరియాలో విజయం సాధించింది టర్కీ అని, రానున్న రోజుల్లో దాని పలుకుబడి అక్కడ కొనసాగుతుందంటున్నారు. ఈ పరిణామాన్ని అమెరికా అంగీకరిస్తుందా? టర్కీతో రష్యాకు కొన్ని సమస్యలు వున్నప్పటికీ అమెరికా ఆంక్షలను ధిక్కరించి ఎస్ 400 క్షిపణి రక్షణ వ్యవస్థలను టర్కీ కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు సిరియా ద్వారా హిజ్బుల్లా మిలిటెంట్లకు ఇరాన్ అందిస్తున్న ఆయుధ సాయం కొనసాగుతుందా? వీటన్నింటినీ చూసినపుడు రానున్న రోజుల్లో సిరియాలో ఏం జరగనుందన్నది పెద్ద ప్రశ్న.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

అసమాన ధైర్యశాలి, అడవితల్లి ముద్దు బిడ్డ

నివాళి



నేడు కా॥చంద్రరావు 39వ వర్ధంతి

ఇటీవలే కామ్రేడ్ భీష్మారావు 39వ వర్ధంతి జరిగింది. డిసెంబర్ 13 కామ్రేడ్ చంద్రరావు వర్ధంతి. 1985వ సంవత్సరంలో జరిగిన ఈ ఘటనలు ఇప్పటికీ తడి ఆరని జ్ఞాపకాలే.

బండారు చంద్రరావు (బిసిఆర్) 18 సంవత్సరాల వయస్సులో దేశంలో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటం చూసి ఉత్తేజితులై ప్రజా పోరాటాల్లో పాల్గొంటూ వచ్చారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలపై జరుగుతున్న దోపిడీ, అణచివేతలను చూసి చలించిపోయి ఈ ప్రజల కోసం పూర్తికాలం పనిచేయాలని అనుకున్నారు. ఆ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలో పని చేయటం అంటే కత్తి మీద సాము లాంటిది. ఎటువంటి సౌకర్యాలు లేకపోగా శత్రువుల దాడుల మధ్య పనిచేయవలసి వచ్చేది.

1975లో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించినపుడు కా॥టివిఆర్ చంద్రం, కా॥చంద్రరావు 16 నెలల పాటు అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోయారు. ఎమర్జెన్సీ అనంతరం కా॥టివిఆర్ రాష్ట్ర కేంద్రం విజయవాడకు వెళ్ళారు. ఎమర్జెన్సీ కాలం నుండే పార్టీ కార్యదర్శిగా బిసిఆర్ పనిచేశారు.

ఇటువంటి పరిస్థితుల్లో భద్రాచలం డివిజన్ టింబర్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ స్థాపించి అధ్యక్ష కార్యదర్శులుగా బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు అనేక మిలిటెంట్ ఉద్యమాలను నడిపించారు. పార్టీలతో నిమిత్తం లేకుండా పేద ప్రజలు ఈ పోరాటాలలో పాల్గొన్నారు. గ్రామాలకు గ్రామాలు, వేలాదిగా ప్రజలు పార్టీ వైపు ఆకర్షితులయ్యారు. సిపిఐ(ఎం) పెద్ద పార్టీగా అవతరించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టి అనేకసార్లు హత్య ప్రయత్నాలకు పాల్పడింది. దాడులు చేసింది. అప్పటికే మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల అటవీ ప్రాంతంతో కలగలిసి ఉన్న ఈ ప్రాంతంలో పట్టు సాధించాలని చూస్తున్న పీపుల్స్‌వార్ గ్రూపు కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై, మార్క్సిస్టు పార్టీని ఉమ్మడి శత్రువుగా చేసుకున్నారు. మార్క్సిస్టు పార్టీని వదిలేసి ఇంకా ఏ పార్టీలోనైనా చేరండి, లేకపోతే చంపుతామని పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్లు 1980 నుండి బెదిరింపులు మొదలుపెట్టారు. అన్ని మండలాల్లో దాడులు చేశారు. బిసిఆర్‌ను చంపుతామని కబురు పెట్టడం, బెదిరింపు లేఖలు రాయడం చేశారు. ప్రజా చైతన్యం పట్ల విశ్వాసంతో వారిని హెచ్చరికలను లెక్కజేయలేదు కామ్రేడ్ చంద్రరావు. 1982లో చంద్రరావు సోదరుల కుటుంబాలపై గోళ్ళగట్ట గ్రామంలో దాడి చేసి–మీ తమ్ముడిని అదుపులో పెట్టండి లేదా చంపుతామని–వారి చేతులు విరగ్గొట్టి బెదిరించి వెళ్ళారు. ఇలాగే కుంజా బొజ్జి, శ్యామల వెంకటరెడ్డి, యలమంచి సీతారామయ్య, పులి రామయ్య, చింతూరు వెంకట్రావు, స్వరాజ్యేశ్వరమ్మ, పాయం సీతమ్మ వంటి అనేకమంది నాయకులకు హెచ్చరికలు చేశారు. చివరికి 1985 నవంబర్ 5న దారికాసి అప్పటికే నాలుగు రోజులుగా పర్యటనలో ఉన్న పార్టీ నాయకుల జీపును దట్టమైన అటవీ ప్రాంతమైన జీడిగుప్పలో అడ్డగించి కత్తులు, గొడ్డళ్ళతో హతమార్చారు. కా॥బత్తుల భీష్మారావు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. కా॥బండారు చంద్రరావు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 13న మరణించారు. ఎంఎల్‌ఎ కుంజా బొజ్జి కోలుకున్నారు. వారి మరణాలను చూసిన భద్రాచలం నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున సమీకృతులై హత్యా రాజకీయాలను తిప్పికొట్టారు. విల్లంబులు ధరించి గ్రామాలను కాపాడుకున్నారు. కొన్ని సంవత్సరాలపాటు గ్రామాల్లోకి, ప్రజల మధ్యకి రాలేక నక్సల్స్ దాక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది.

1988లో గిరిజన నాయకుడు పులి రామయ్యను దారుణంగా నరికి చంపారు. 1996లో శ్యామల వెంకటరెడ్డిని హత్య చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలను హత్యలు చేసినా పార్టీని లేకుండా చేయటం వాళ్ళ తరం కాలేదు. కార్యకర్తలు, నాయకులతో పాటు చనిపోయిన కుటుంబాలకు చెందిన భార్యాబిడ్డలు కూడా కదిలి ఈ ఉద్యమాన్ని కాపాడటానికి నడుం కట్టారు. అందుకే ప్రజలు పార్టీ వెనక నిలబడ్డారు.

భద్రాచలం పట్టణం మొదలుకొని మారుమూల గ్రామాల వరకు అనేక డజన్ల కొద్దీ స్థానిక సంఘాలను నిర్మించడం కామ్రేడ్ బి.సి.ఆర్ ప్రత్యేకత. ప్రజా సంఘాలను స్వతంత్రంగా ప్రజాతంత్ర పద్ధతిలో నడిపించేవారు. అంగన్వాడి సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలుత పురుడు పోసుకున్నది భద్రాచలంలోనే. పార్టీ శాఖలను సక్రమంగా నడిపేందుకు, మారుమూల గ్రామాలకు కూడా ప్రజాశక్తి పత్రికను అందుబాటులో ఉంచేందుకు కృషి చేశారు. కార్యకర్తల కుటుంబాల సభ్యులతో అత్యంత ప్రేమపూర్వక సాన్నిహిత్య సంబంధాలు నాయకులకు ఉండేవి. అవన్నీ మనం అనుసరించదగిన పద్ధతులు.


- బి. హైమావతి,
సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆహ్వానితురాలు.

ఆక్వాపై విద్యుత్ పిడుగు


- ఒక్కో కనెక్షన్‌పై భారీగా మరోసారి సర్దుబాటు ఛార్జీలు
- వినియోగంలోలేని సర్వీసులకూ అధిక బిల్లులు
- కృష్ణా జిల్లా ఎస్ఇ పరిధిలో ఈ నెల రూ.3.12 కోట్ల భారం
- గగ్గోలు పెడుతున్న రైతులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సీడ్, మేత, సాగు వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న ఆక్వా రైతులపై తాజాగా విద్యుత్ ఛార్జీల సర్దుబాటు భారం పిడుగుపాటుగా మారింది. ఈ నెలలో వచ్చిన బిల్లులు చూసి ఆక్వా రైతులు గగ్గోలు పెడుతున్నారు. వినియోగంలోలేని ఆక్వా సర్వీసులకూ వేల రూపాయల బిల్లులు వచ్చాయి. ఆక్వా జోన్ పరిధిలో లేనివారితోపాటు, ఆక్వా జోన్‌లోని వారిపైనా భారీగా సర్దుబాటు ఛార్జీల భారం పడింది. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలోగల సూపరింటెండెంట్ ఇంజనీర్ పర్యవేక్షణలో కృష్ణా జిల్లా పూర్తిగానూ, ఏలూరు జిల్లాలోని కైకలూరు నియోజకవర్గం ఉన్నాయి. ఈ పరిధిలోని ఆక్వా రైతులపై ఈ నెలలో వచ్చిన విద్యుత్ బిల్లుల్లో నూతన ఎఫ్‌పిపిసిఎ భారం రూ.3.12 కోట్లు పడింది. ఇకపై కూడా ప్రతి నెలా ఈ సర్దు'పోటు' కొనసాగనుంది. ఆక్వాను ప్రోత్సహిస్తామని చెబుతున్న టిడిపి కూటమి ప్రభుత్వం భారాలు మోపడంతో నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



జన్ను వెంకటేశ్వరరావు పేరుతో వచ్చిన బిల్లు



బొర్రా శివబ్రహ్మం పేరుతో వచ్చిన బిల్లు

కృష్ణా జిల్లాలోని నాగాయలంక, కోడూరు, మచిలీపట్నం, కృత్తివెన్ను, నందిగామ, బావులపాడు, పెదపారుపూడి, గుడ్లవల్లేరు తదితర మండలాల్లో 1.10 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగవుతోంది. 10,288 ఆక్వా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని కైకలూరు, ముదినేపల్లి, కలిదిండి, మండవల్లి మండలాల్లో మరో 6,104 కనెక్షన్లు దీని పరిధిలోకి వస్తాయి. మొత్తం 16,392 విద్యుత్ కనెక్షన్లలో ఆక్వా జోన్‌లో 9,738, జోన్‌కు వెలుపల 6,754 ఉన్నాయి. యూనిట్‌కు రూ.3.85 చొప్పున చెల్లించాలి. ఆక్వా జోన్ పరిధిలోని వారికి ప్రభుత్వం రూ.2.50 చొప్పున సబ్సిడీ ఇస్తోంది. డిసెంబర్ బిల్లులో జోన్ లోపల ఉన్న వారిపై నూతన ఎఫ్‌పిపిసిఎ భారం రూ.2,16 కోట్లు, జోన్‌కు వెలుపల ఉన్న వారిపై రూ.95.72 లక్షల పడింది. టిడిపి కూటమి ప్రభుత్వం ఈ భారం మోపింది.

సర్దు'పోటు' ఇలా...

బందరు మండలం చిన్నాపురం ఆక్వా జోన్ పరిధిలో ఉంది. ఈ గ్రామానికి చెందిన బొర్రా వెంకట దుర్గారావుకు ఆరు ఎకరాల్లో ఆక్వా చెరువులు ఉన్నాయి. ఆయన తండ్రి శివబ్రహ్మం, తల్లి లక్ష్మీవైదేవమ్మ పేరుతో రెండు ఆక్వా విద్యుత్ కనెక్షన్లను తీసుకున్నారు. శివబ్రహ్మయ్య పేరుతో ఉన్న వినియోగంలోలేని విద్యుత్ కనెక్షన్ (సర్వీసు నంబర్ 6223514001356)కు సాధారణ ఛార్జీలు కింద నవంబర్‌లో రూ.777 బిల్లు వచ్చింది. డిసెంబర్‌లో వచ్చిన బిల్లులో జీరో యూనిట్లు వినియోగించినట్లు చూపించారు. ఫిక్స్‌డ్ ఛార్జీలు కింద రూ.480 మాత్రమే బిల్లు రావాలి. కస్టమర్ ఛార్జీలు రూ.30, ట్రూ అప్ ఛార్జీలు రూ.266.30. సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్‌పిపిసి) 4/22 రూ.2,772.32 చూపుతూ మొత్తం రూ.3,549 బిల్లు ఇచ్చారు. లక్ష్మీవైదేవమ్మ విద్యుత్ కనెక్షన్ (సర్వీసు నంబర్ 6223514002224) ద్వారా నవంబర్‌లో 16,165 యూనిట్లు వినియోగించారు. యూనిట్‌కు రూ.3.85 చొప్పున 62,235.25, సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్‌పిపిసిఎ) (10/24) రూ.1,418, (4/22) రూ.4,784 విధించారు. మొత్తం రూ.70,674 బిల్లు వచ్చింది. వెంకట దుర్గారావు తల్లిదండ్రులకు ఆరు ఎకరాల విస్తీర్ణంలో రొయ్యల చెరువులు ఉన్నాయి. గత నెల కంటే ఈ నెలలో రూ.8,974 అదనంగా బిల్లు వచ్చింది.

జన్ను వెంకటేశ్వరరావు (సర్వీసు నంబర్ 6272096)కు రెండు ఎకరాల్లో రొయ్యల చెరువులు ఉన్నాయి. గత అక్టోబర్‌లో 6,625 యూనిట్లు విద్యుత్ వాడారు. ఇందుకు సంబంధించిన నవంబర్‌లో రూ.27,626 బిల్లు వచ్చింది. నవంబర్‌లో 4,339 యూనిట్లు మాత్రమే వినియోగించారు. అంటే, దాదాపు 1/3 వంతు వినియోగం తగ్గింది. బిల్లు కూడా ఆ మేరకు తగ్గాలి. కానీ, రూ.20,209 వచ్చింది. ఇందులో కొత్త సర్దుబాటు ఛార్జీలు (10/24) రూ.2,650 అదనంగా విధించారు.

సాగు చేయలేం

రొయ్య సీడ్, మేత, నిర్వహణకు ఒక ఎకరా సాగుకు రెండు లక్షల రూపాయలకుపైగా ఖర్చవుతోంది. డీజిల్ ధర పెరగడంతో [illegible]. చెరువుల్లోని రొయ్యలకు ఆక్సిజన్ అందించడానికి ఏరియేటర్లు, నీరు తోడడానికి మోటార్లు నిరంతరం నడపాలి. ఇప్పుడు కొత్తగా మళ్లీ సర్దు బాటు ఛార్జీలు వేయడంతో వేలకు వేలు అదనంగా చెల్లించాల్సి వస్తుంది. ఈ భారాలు కొనసాగితే ఆక్వా సాగు చేయలేం.

-బొర్రా వెంకట దుర్గారావు, ఆక్వా రైతు, చిన్నాపురం

ముగిసిన జవాను అంత్యక్రియలు

- సైనిక లాంఛనాలతో తుదివీడ్కోలు

ప్రజాశక్తి - నార్పల (అనంతపురం)


జమ్ముకశ్మీర్‌లో ల్యాండ్‌మైన్ పేలి మృతి చెందిన జవాను సుబ్బయ్య అంత్యక్రియలు గురువారం సైనిక లాంఛనాలతో ముగిశాయి. ఆయన సొంత వ్యవసాయ భూమిలో కుటుంబ సభ్యులు, బంధువులు, యువత మధ్య సైనికాధికారులు అంత్యక్రియలను పూర్తి చేశారు. సుబ్బయ్య భౌతికకాయంపై ఉంచిన జాతీయ జెండాను ఆయన భార్య లీలావతి, తల్లి గాలెమ్మలకు అందజేశారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ, అనంతపురం ఆర్‌డిఒ గుత్తా కేశవ నాయుడు, డిఎస్‌పి వెంకటేశ్వర్లు, ఇండియన్ ఆర్మీ తరపున సికింద్రాబాద్ నుంచి ఈఎంఈ రెజిమెంట్ లెఫ్టినెంట్ కల్నల్ జాకబ్, తొమ్మిది మద్రాస్, 26 ఆర్‌ఆర్, ఎఒసి, ఎన్‌సిసి రెజిమెంట్స్ ఆర్మీ అధికారులు, జవాన్లు, రాయలసీమ, బళ్లారి జిల్లా మాజీ సైనికులు, జిల్లా సైనిక సంక్షేమ అధికారులు తిమ్మప్ప, రఫీతో పాటు జిల్లా అధికారులు, విద్యార్థులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. వీర జవాన్ సుబ్బయ్య "అమర్ రహే" అని నినాదాలు చేస్తూ.. అశ్రు నయనాలతో, సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు.


జవాను పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుటుంబసభ్యులు, సైనిక అధికారులు

మధురపూడి నుంచి ఢిల్లీకి విమాన సర్వీసు

- ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - కోరుకొండ(తూర్పు గోదావరి జిల్లా)



తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపం లోని మధురపూడి విమానాశ్రయం నుంచి దేశ రాజధాని ఢిల్లీకి గురువారం నూతన విమాన సర్వీసును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరిన ఇండిగో విమానం ఉదయం తొమ్మిది గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకే తలమానికంగా ఉన్న మధురపూడి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి సర్వీసును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని విమానాశ్రయాల నుంచి దేశంలోని మిగతా విమానాశ్రయాలకు కనెక్టివిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే మధురపూడి విమానాశ్రయం నుంచి ముంబైకి నేరుగా విమాన సర్వీసును ప్రారంభించామని తెలిపారు. దేశంలో 50 నూతన విమానాశ్రయాలు నిర్మించే దిశగా ప్రధానమంత్రి ఆలోచిస్తున్నారన్నారు. ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. రాజమండ్రి టు ఢిల్లీ సర్వీస్ ప్రతి రోజూ ఉదయం 6:30 గంటలకు ఢిల్లీలో బయలుదేరి 8.45 గంటలకు మధురపూడి చేరుకుంటుందని, తిరిగి 9.45గంటలకు మధురపూడి నుంచి బయలుదేరి 12 గంటలకు ఢిల్లీ చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.


14, 15న అనంతలో హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - విశాఖపట్నం

మానవ హక్కుల వేదిక (హెచ్‌ఆర్‌ఎఫ్) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల 10వ రాష్ట్ర మహాసభ ఈ నెల 14, 15 తేదీల్లో అనంతపురంలో జరుగనున్నట్టు వేదిక తెలుగు రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.జీవన కుమార్, వి.వసంతలక్ష్మి, ఎ.చంద్రశేఖర్, విఎస్.కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం సాయినగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగే మహాసభకు తెలుగు రాష్ట్రాల కార్యకర్తలు హాజరవుతారని పేర్కొన్నారు. 14న మాజీ ఎమ్మెల్సీ, మహాసభ ఆహ్వాన సంఘం కన్వీనర్ డాక్టర్ గేయానంద్ ప్రారంభోపాన్యాసంతో సభ ప్రారంభం కానుందని, ఆ రోజు సాయంత్రం 5 గంటలకు అంబేద్కర్ భవన్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ, అనంతరం సభ ఉంటాయని తెలిపారు. గత రెండేళ్ల పనిని సమీక్షించుకొని, రాబోయే రెండేళ్లకు హక్కుల కార్యాచరణను మహాసభ రూపొందించుకో నుందని పేర్కొన్నారు. 15న 'కుల గణన ఎందుకు?' అనే అంశంపై మాజీ రాష్ట్రపతి నారాయణన్ ఒఎస్‌డిగా పనిచేసిన సామాజిక విశ్లేషకులు ఎస్ఎన్.సాహు, 'బస్తర్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు' అనే అంశంపై స్వతంత్ర జర్నలిస్టు మాలినీ సుబ్రమణియన్, 'జాతీయ విద్యా విధానం-2020, కాషాయీకరణ, కార్పొరేటీకరణ'పై రచయిత కొప్పర్తి వెంకట రమణమూర్తి మాట్లాడతారని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్‌ఎఫ్ బులిటెన్ 18, బస్తర్‌లో భద్రత అభద్రతలపై పౌర నివేదిక, కె.బాలగోపాల్ రాసిన రాజ్యం - మతం కులం, కమిషన్ నివేదికలు, సామాజిక న్యాయం పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు.

రిజర్వాయర్‌లో నర్సింగ్ విద్యార్థి మృతదేహం

ప్రజాశక్తి- మాచర్ల (పల్నాడు జిల్లా)



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన నర్సింగ్ విద్యార్థి గంగపట్ల వినయ్‌కుమార్ (23) మృతదేహం బుగ్గవాగు రిజర్వాయర్‌లో లభ్యమైంది. మృతుడు మంగళవారం నుంచి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు వెతకసాగారు. అతని సెల్‌ఫోన్, చెప్పులు నాగార్జున సాగర్ కుడికాల్వ గట్టున పెట్టి, కాలువలో దూకినట్లు తెలిసింది. కాల్వ గట్టున సెల్‌ఫోన్ రింగ్ అవుతుంటే గమనించిన స్థానికులు ఫోన్‌ను లిఫ్ట్‌చేయగా అతని తల్లిదండ్రులు మాట్లాడారు. వారికి ఫోన్‌లో విషయం చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు.

వైసిపికి ముత్తంశెట్టి, గ్రంధి రాజీనామా

- వలంటీర్లే అంతా నడిపించారు : అవంతి శ్రీనివాసరావు
- కార్యకర్తలను పట్టించుకోని జగన్ : శ్రీనివాస్

ప్రజాశక్తి - సీతమ్మధార, భీమవరం టౌన్

వైసిపికి మరోషాక్ తగిలింది. మాజీ మంత్రి ముత్తంశెట్టి (అవంతి) శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గురువారం రాజీనామా చేశారు. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై పరోక్షంగా పలు విమర్శలు గుప్పించారు. విశాఖ సీతమ్మధారలోని తన నివాసంలో మీడియాతో ముత్తంశెట్టి మాట్లాడుతూ.. తన వ్యక్తిగత కారణాలతో ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నానని, ఈ క్రమంలోనే వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని, పార్టీ భీమిలి నియోజకవర్గ బాధ్యత నుంచి వైదొలుగుతున్నానని తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి పంపించారు. ఐదేళ్లు పాలించాలని టిడిపి కూటమి ప్రభుత్వానికి ప్రజలు అవకాశమిచ్చారని, ఆరు నెలలు గడవకముందే ఆందోళనలు, నిరసనలు అంటే ఎలా అని వైసిపి నాయకత్వాన్ని పరోక్షంగా ప్రశ్నించారు. వైసిపి హయాంలోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వలంటీర్లే అంతా నడిపించారన్నారు. బ్రిటీష్ వారు నాడు అక్కడ నిర్ణయాలు తీసుకుని భారతదేశంలో అమలు చేయాలని చెప్పిన విధంగానే తాడేపల్లిలో నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ధర్నాలు చేయాలని అనడం సమంజసం కాదన్నారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తన


రాజీనామా పత్రాన్ని చూపుతున్న ముత్తంశెట్టి

రాజీనామా లేఖను మీడియా సమావేశంలో చూపారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, వైవి.సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పలువురు జిల్లా నాయకులపై విమర్శలు ఎక్కుపెట్టారు. పార్టీ అధికారంలోకొచ్చాక రాష్ట్రాన్ని నాలుగు ముక్కలు చేసి నలుగురు నాయకులకు అప్పగించారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కష్టాలను జగన్‌మోహన్‌రెడ్డి పట్టించుకోవడం లేదని, గత నెల ఆరో తేదీన జగన్మోహన్‌రెడ్డిని కలిసిన సమయంలో తనపై జరిగిన దాడుల గురించి గుర్తు చేశారు. ప్రభుత్వంపై పోరుకు వచ్చే ఏడాది మే వరకు వేచిచూడాలని తాను కోరానని, ఆయన వెంటనే పోరాటం చేయాలని చెప్పారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల అభిమానాన్ని దృష్టిలో పెట్టుకుని ఏ పార్టీలోకి వెళ్లాలనే దానిపై నిర్ణయం తీసుకుంటానన్నారు.

టోల్‌గేట్లపై పోస్టింగ్ : వైసిపి కార్యకర్త అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : టిడిపి నాయకులు గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా టోల్‌గేట్ ఏర్పాటు చేసి డబ్బులు వసూలు చేస్తారనే భావన వచ్చే విధంగా పోస్టింగ్ పెట్టారని గుంటూరుకు చెందిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్త కొర్రపాటి ప్రేమ్‌కుమార్‌ను కర్నూలు జిల్లా పోలీసులు గురువారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకొని కర్నూలుకు తరలించారు. మఫ్టీలో వచ్చిన పోలీసులు తమ కార్యకర్తను కిడ్నాప్ చేశారని, ఎటువంటి సమాచారం లేకుండా ఎత్తుకెళ్లారని మాజీ మంత్రి అంబటి రాంబాబు గుంటూరులో నిరసన తెలిపారు. పోలీసు అధికారులకు ప్రేమ్‌కుమార్ ఆచూకీ కనుగొనాలని కోరారు. తరువాత కర్నూలు పోలీసులు తీసుకువెళ్లినట్టు నిర్ధారించుకున్నారు.

'సరస్వతి పవర్' భూముల వెనక్కి

- ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ శాఖ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్‌లోని అసైన్డ్ భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఈ మేరకు పల్నాడు జిల్లా మాచవరం తహశీల్దార్ క్షమారాణి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దాచేపల్లి, మాచవరం మండలాల్లోని పలు గ్రామాల్లో సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ కోసం 16 ఏళ్ల క్రితం రైతుల నుంచి జగన్‌మోహన్‌రెడ్డి భూములను కొనుగోలు చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్న సమయంలోనే ఈ భూ కేటాయింపులు జరిగాయి. దీనిపై అప్పట్లోనే వివాదం చోటు చేసుకుంది. 2009లో జగన్ ఆస్తులను ఇడి అటాచ్ చేసింది. జగన్ -షర్మిల వివాదంలోనూ సరస్వతి పవర్ అంశంపైనా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కాగా, కొద్ది రోజుల క్రితం డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్... సరస్వతి పవర్స్ కేటాయించిన భూములను పరిశీలించారు. ఆ సమయంలోనే 1324.93 ఎకరాల భూమిని ఆక్రమించి తీసుకున్నారని, సరస్వతి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ, అసైన్డ్ భూములు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మాచవరం మండలం సరస్వతి పవర్ భూముల విషయంలో 17.69 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు తహశీల్దార్ మీడియాకు తెలిపారు.

సంక్రాంతి కల్లా గుంతలు పూడుస్తాం

- కాంతిలాల్ దండే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి పండగ నాటికి రోడ్లపై గుంతలను పూడ్చేస్తామని ఆర్‌అండ్‌బి శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే తెలిపారు. సచివాలయంలో గురువారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఆర్ అండ్ బి పై ఆయన మాట్లాడారు. రహదారుల్లో గుంతలు పూడ్చి మరమ్మతులు చేసేందుకు రూ.860 కోట్లు మంజూరయ్యాయని, మొత్తం 21,057 కిలోమీటర్ల మేర రహదారుల్లో గుంతలు పూడ్చే పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికి 3,293 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో స్టేట్ హైవేస్‌ని పిపిపి మోడల్‌లో 10,200 కిలోమీటర్లు అభివృద్ధి చేయదలిచామని పేర్కొన్నారు. రహదారుల నిర్మాణ విషయంలో భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని దండే కోరారు. దీనిపై సిఎం మాట్లాడుతూ రహదారుల నిర్మాణంలో రాజీపడొద్దని, రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల నిర్మాణ పనులపై ప్రతి 15 రోజులకు ఒకసారి కలెక్టర్లు సమీక్ష నిర్వహించాలని తెలిపారు. 2026 డిసెంబరు నాటికి రహదారుల నిర్మాణాలకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయాలని తెలిపారు.

నవంబర్‌లో 5.48 శాతానికి రిటైల్ ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది నవంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.48 శాతంగా నమోదయ్యింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా చోటు చేసుకుంది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్ల నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఒ) పేర్కొంది. అక్టోబర్ నెలలో 10.87 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతంగా నమోదయ్యింది.

ఇద్దరు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య

- తల్లికుమారుడు మృతి
- కుటుంబ కలహాలే కారణమా?

ప్రజాశక్తి-గార్లదిన్నె (అనంతపురం జిల్లా)

కుటుంబ కలహాల నేపథ్యంలో తన ఇద్దరు పిల్లలతో కలిసి మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో తల్లి, కుమారుడు మరణించగా... చావుబతుకుల మధ్య కూతురు చికిత్స పొందుతోంది. ఈ సంఘటన అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రగుంట గ్రామానికి చెందిన నిమ్మకాయల సురేష్, సుజాత (38) భార్యాభర్తలు. వీరికి కుమార్తె రాహిత్య, కుమారుడు నాగచైతన్య (12) ఉన్నారు. కుమారుడు గార్లదిన్నె జడ్‌పి ఉన్నత పాఠశాలలో 7వ తరగతి, కుమార్తె రాహిత్య తిరుపతిలోని ఓ ప్రయివేటు కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. బతుకుదెరువు నిమిత్తం సురేష్ తన కుటుంబాన్ని గత నాలుగేళ్ల క్రితం ఎర్రగుంట నుంచి గార్లదిన్నెకు తీసుకొచ్చారు.


సుజాత, ఆమె కుమారుడు నాగచైతన్య


బెంగుళూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాహిత్య

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ వద్ద అద్దె ఇంట్లో ఉంటూ అక్కడే ఓ కిరాణా కొట్టు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. దీంతోపాటు స్వగ్రామంలో వ్యవసాయ తోటను సాగు చేసుకునే వారు. గురువారం తెల్లవారుజామున సురేష్ తోటకు వెళ్లిన సమయంలో సుజాత తన ఇద్దరు పిల్లలకు క్రిమిసంహారక మందు ఇచ్చి ఆపై తాను తాగారు. ఉదయం ఎంతసేపు అయినా కిరాణా కొట్టు తెరవకపోవడంతో స్థానికులు ఇంటి తలుపులు తీసి చూశారు. అప్పటికే ముగ్గురూ అపస్మారక స్థితిలో ఉండటంతో వారిని చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుజాత మరణించగా... కుమార్తె రాహిత్య, కుమారుడు నాగచైతన్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యం నాగచైతన్య మరణించాడు. రాహిత్య బెంగళూరులోని ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని తెలుస్తోంది. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయం దివాలా

- వైసిపి పాలనపై మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గత వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించిందని, రైతాంగాన్ని అప్పులపాలు చేసిందని తెలుగు రైతు విభాగం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు నిరసన కార్యక్రమం నిర్వహించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్లపాటు విత్తనం నుంచి విక్రయం వరకు రైతులను అడుగడుగునా దగా చేసి, ఇప్పుడు ధర్నాలు చేస్తామనడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం దెబ్బతిన్న వ్యవసాయ రంగాన్ని గాడిలో పెడుతోందని చెప్పారు. విజన్-2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయ రైతాంగానికి పెద్దపీట వేయనున్నారని తెలిపారు. బడ్జెట్‌లో రూ.43,400కోట్లు కేటాయించి రైతులకు న్యాయం చేసిందన్నారు.

గ్రీవెన్స్ నిర్వహించిన అనురాధ

శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ టిడిపి కార్యాలయంలో గురువారం గ్రీవెన్స్ నిర్వహించారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ వజ్జ బాబూరావుతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వారికి జరిగిన అన్యాయం గురించి మొరపెట్టుకున్నారు.

'వారి'ని గుర్తించే బాధ్యత సచివాలయాలకు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రభుత్వం వద్ద సమాచారం లేని 50 లక్షల మందిని గుర్తించి, వివరాలు సేకరించే బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు గురువారం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కలెక్టర్ల సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చిన సంగతి తెలిసిందే. సుమారుగా 50 లక్షల మంది సమాచారం ప్రభుత్వం వద్ద లేదని అధికారులు సమావేశంలో చెప్పారు. వీరు ఎక్కడ ఉన్నారన్నది తెలియని పరిస్థితి నెలకొందని వారు అన్నారు. వీరిలోఎక్కువ మంది ఇతర ప్రాంతాలకు వలసవెళ్లి వుంటారని భావిస్తున్నారు. అయితే, ఆ విషయాన్ని జనవరి 31వ తేదిలోపు నిర్ధారించే బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నెల్లూరు జిల్లాలో ఈ తరహా ప్రజలు ఎక్కువ మంది ఉన్నారు. ఈ జిల్లాలో మూడు లక్షల మంది సమాచారం ప్రభుత్వం వద్ద లేదు.

జిల్లాల వారీగా ...

జిల్లా	వివరాలు లేనివారు
నెల్లూరు	3,15,138
విశాఖపట్నం	2,43,669
కర్నూలు	2,70,185
ఎన్టీఆర్	2,52,646
గుంటూరు	2,65,934
తిరుపతి	2,21,648
ప్రకాశం	2,17,689
పల్నాడు	2,02,352
కృష్ణా	2,04,632
శ్రీకాకుళం	2,09,677

[illegible] (ఈ-వేలం ప్రకటన)

[illegible] https://ncltauction.auctiontiger.net [illegible] [illegible]@gmail.com

లాట్ నెం.	ఆస్తి	రిజర్వ్ ధర (రూ.)	ధరావత్తు (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)
A	ఎ) [illegible] 617641 [illegible] రూ.5,81,00,000/- [illegible] రూ.7,19,00,000/- [illegible]	12,42,00,000	1,24,00,000	2,00,000

క్ర.సం.	[illegible]	తేది
1	[illegible]	13 డిసెంబర్, 2024
2	[illegible]	13 డిసెంబర్, 2024 నుండి 2 జనవరి, 2025 వరకు
3	[illegible]	4 జనవరి, 2025 [illegible]
4	[illegible]	[illegible] జనవరి, 2025 నుండి 11 జనవరి, 2025 వరకు [illegible]
5	[illegible]	13 జనవరి, 2025
6	ఇ-వేలం తేది	17 జనవరి, 2025

[illegible]

తేది: 13 డిసెంబర్, 2024.
ప్రదేశం: ఢిల్లీ.

సం/- [illegible]
IBBI/IPA-001/IP-P00108/2017-18/10215
[illegible]@gmail.com
[illegible]@gmail.com
[illegible]

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత : 1) 1) మెస్సర్స్ శ్రీ మా ట్రేడర్స్, ప్రొప్రయిటర్: షేక్ అబ్దుల్ గఫార్, డోర్ నెం. 10-80, మెయిన్ రోడ్, ఫిరంగిపురం, గుంటూరు (జిల్లా), పిన్: 522529, **1. షేక్ అబ్దుల్ గఫార్ (ప్రొప్రయిటర్ & హామీదారు),** డోర్ నెం. 5-24, మసీదు దగ్గర, ముస్లిం బజార్, ఫిరంగిపురం గ్రామం & మండలం, గుంటూరు (జిల్లా), పిన్: 522529. **2) ఆరె శ్రీనివాసరెడ్డి (హామీదారు), తండ్రి: రాఘవ రెడ్డి,** డోర్ నెం. 3-156, తూర్పు బజార్, ఫిరంగిపురం (గ్రామం & మండలం) గుంటూరు (జిల్లా), పిన్: 522529.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ షేక్ అబ్దుల్ గఫార్ ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2) క్రింద ది.21-02-2022 న డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.28-04-2022 న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖావుంచబడిన స్థిరాస్థి వివరములు : (గిఫ్ట్ డీడ్ నెం.869/2006 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం. 501/2015, 502/2015 ప్రకారం) నరసరావుపేట ఆర్.డి., ఫిరంగిపురం సబ్ జిల్లా, ఫిరంగిపురం గ్రామంలో సర్వే నెం.44/ఎ లోని 1వ బ్లాక్, నవభారత్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ దగ్గర, సమీప డోర్ నెం.1-106 నందు శ్రీ షేక్ అబ్దుల్ గఫార్‌కు చెందిన 2420 చ॥గ॥ల రెసిడెన్షియల్ స్థలము (రెక్టిఫికేషన్ విక్రయ దస్తావేజు నెం.502/2015 ప్రకారం) 1597.2 చ॥గ॥లు(మెమొరెండమ్ ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్ 3420/2017 ప్రకారం), నికర స్థలము విస్తీర్ణము 1547.38 చ॥గ॥లు (ఇవిఆర్ తేది.27-02-2024 ప్రకారం) విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** రోడ్డు (20 అ॥ల వెడల్పు) **దక్షిణం:** రోడ్డు (20 అ॥ల వెడల్పు), **పడమర:** కొలగాని సాంబశివరావు మరియు ఇతరుల యొక్క భూమి, **ఉత్తరం:** నేరెళ్ళ సుబ్బారావు మరియు కుమారులు యొక్క స్థలము. అక్షాంశ రేఖాంశములు : 16.291775, 80.269316.

స్థలం : విజయవాడ
తేది : 06-12-2024

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

Bank of Baroda — బ్యాంక్ ఆఫ్ బరోడా
హిమాయత్‌నగర్ బ్రాంచ్, # 3-6-481, స్ట్రీట్ నెం.6, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029

స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా, హిమాయత్‌నగర్ బ్రాంచ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **రూ.50,93,390.00 (అక్షరాల యాభై లక్షల తొంభై మూడు వేల మూడు వందల తొంభై రూపాయలు మాత్రమే) +** వర్తించు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి ఏమైన చెల్లింపులు ఉన్నచో మినహాయించి ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు: శ్రీ తురక రమణ,** ఇంటి నెం.14-1-241, శాంతి నగర్, మాచర్ల టౌన్, 10వ వార్డు, మాచర్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522426. **మరొక చిరునామా: శ్రీ తురక రమణ,** ఫ్లాట్ 3-డి, అనుష్క అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.9, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029. **సహ-ఋణగ్రహీత: శ్రీమతి తురక గాయత్రీ దేవి,** ఇంటి నెం.14-1-241, శాంతి నగర్, మాచర్ల టౌన్, 10వ వార్డు, మాచర్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522426. **మరొక చిరునామా: శ్రీమతి తురక గాయత్రీ దేవి,** ఫ్లాట్ 3-డి, అనుష్క అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.9, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 వార్లను కోరుతూ **తేది.25.07.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, రూల్ 8 తో చదివే సదరు సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.10.12.2024 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.52,76,142.70/- (అక్షరాల యాభై రెండు లక్షల డెబ్బై ఆరు వేల నూట నలభై రెండు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) +** వర్తించు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి ఏమైన చెల్లింపులు ఉన్నచో మినహాయించి **బ్యాంక్ ఆఫ్ బరోడా, హిమాయత్‌నగర్ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు

(ఎస్‌ఆర్‌ఓ మాచర్ల వద్ద తేది: 12.11.2019 రిజిస్టర్ కాబడిన తనఖా డీడ్ నెం.4299/2019) గుంటూరు జిల్లా, మాచర్ల మునిసిపాలిటీ, సర్వే నెం.1043/ఎ, బ్లాక్ 14, అసెస్‌మెంట్ నెం. 1022003556, ఇంటి డోర్ నెం.14-1-16 లో ఉన్న 141.0 చ॥గ॥ విస్తీర్ణంలోని భూమి మరియు భవనం అందు యావదాస్తినకు **హద్దులు: ఉత్తరం:** పుట్లూరి కోటిరెడ్డి గారి ఆస్తి, **దక్షిణం:** కెసిపి కాంపౌండ్ వాల్, **తూర్పు:** బూసిరెడ్డి ఇన్నారెడ్డి గారి ఇల్లు, **పడమర:** సిమెంట్ రోడ్డు.

తేది : 10.12.2024
ప్రదేశం : హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీతలు:1. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు(ఋణగ్రహీత),తండ్రి: బుచ్చిరాజు, చిరునామా: డోర్ నెం.20-22-135, 1వ లైను, పోస్టల్ కాలని, అలా హాస్పిటల్ దగ్గర, అమరావతి రోడ్, గుంటూరు-522002, **2. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు(తనఖాదారు), తండ్రి: బుచ్చిరాజు,** చిరునామా: డోర్ నెం.3-63, ఆరెమండ గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా, **3. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు(ఋణగ్రహీత),తండ్రి: బుచ్చిరాజు,** ఎ.ఈ., ఎ.పి. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాగార్జున సాగర్, విజయపురి సౌత్, పల్నాడు జిల్లా-522439, **1. శ్రీమతి కారుమూరి సుష్మిత (హామీదారు/సహ-హామీదారు), భర్త: కారుమూరి వెంకట కోటేశ్వరరావు,** చిరునామా: డోర్ నెం.20-22-135, 1వ లైను, పోస్టల్ కాలని, అలా హాస్పిటల్ దగ్గర, అమరావతి రోడ్, గుంటూరు-522002, **2. శ్రీమతి కారుమూరి సుష్మిత (హామీదారు/సహ-హామీదారు), భర్త: కారుమూరి వెంకట కోటేశ్వరరావు,** ఎ.ఈ., ఎ.పి. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాగార్జున సాగర్, విజయపురి సౌత్, పల్నాడు జిల్లా-522439.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2) క్రింద ది.28-09-2022 న డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.08-12-2022 న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖావుంచబడిన స్థిరాస్థి వివరములు: (ది.31-01-2019 నాటి విక్రయ దస్తావేజు నెం.1016/2019 ప్రకారం) గుంటూరు జిల్లా, రెడ్డిపాలెం, గుంటూరు డి.నెం.331 నందలి **"లక్ష్మీఎన్‌క్లేవ్"** 4వ అంతస్తులోని 1640 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల **శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావుకు** చెందిన 2బి.హెచ్.కె రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.401. **ఆస్తికి హద్దులు: తూర్పు:** కాసు రామిరెడ్డికి చెందిన ఆస్తి; **దక్షిణం:** 30అ॥ల వెడల్పు గల రోడ్డు; **పడమర:** కాసు రామిరెడ్డికి చెందిన ఆస్తి; **ఉత్తరం :** తనుబొడ్డు పెద పున్నారెడ్డికి చెందిన ఆస్తి. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం :** శూన్యాకాశము. అక్షాంశ రేఖాంశములు: 16.324794,80.454572.

స్థలం : విజయవాడ
తేది : 04-12-2024

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. ఫోన్ : 0866-2474781 / 2481731. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987LC008699

స్వాధీనత ప్రకటన

(for immovable property) [(Rule 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 అండ్ సదరు చట్టం అధికారాలు అధ్యాయనం చేస్తూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకం దారుడు **ఋణగ్రహీత : శ్రీ అన్వేష్ బూసి (అప్లికెంట్) మరియు శ్రీమతి కళ్యాణి దుర్గ గరికపాటి (కో-అప్లికెంట్)** గార్లు సదరు నోటీసు యొక్క తేది నుండి 60 రోజులలోగా **రూ. 31,91,629/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష తొంభై ఒక్క వేయి ఆరు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో కలిపి నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించమని కోరుతూ **01-10-2024న డిమాండ్ నోటీసు** జారీచేయబడింది.

ఋణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా **10-12-2024న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ నెం. 8(1)తో చదువుతూ సెక్షన్ 13 (4) క్రింద వారిచే అధికారాలు నిర్ణయించి అధ్యాయనం చేసి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కి తనఖా చేసిన ఆస్తి దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనది.

సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు అందుబాటులో ఉన్న సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలు ఆహ్వానించడమైనదని ఋణగ్రహీతలు శ్రద్ధ వహించ వలసిందిగా కోరుతున్నాము.

ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఆస్తిలో లావాదేవీలు జరుపకూడదు, ఆస్తితో జరిపే లావాదేవీలేవైనా మొత్తం **రూ. 31,91,629/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష తొంభై ఒక్క వేయి ఆరు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు వర్తించే తదుపరి వడ్డీ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క ఛార్జీకు లోబడి ఉండవలెను.

తనఖా ఆస్తి షెడ్యూలు

కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 85/2, డోర్ నెం. 12-47/3 వద్ద మొత్తం 242 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి నందు అవిభక్త వాటా 25 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమితో పాటు అందలి నిర్మించిన లక్ష్మీ నిలయం నందు ప్లింత్ ఏరియా 846 చ॥అ॥లు, కామన్ ఏరియా 92 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 70 చ॥అ॥లతో మూడవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. టి.ఎఫ్-1కి చెందిన నివాస ఫ్లాట్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** రావి ప్రసాద్ గారి ఆస్తి, **పడమర :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** రావి ప్రసాద్ గారి ఆస్తి, **ఉత్తరం :** మట్టి ఉమామహేశ్వరరావు గారి ఆస్తి, **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 12-12-2024
ప్రదేశం : విజయవాడ

సం/-
అధీకృత అధికారి
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ప్రీ-సేల్ నోటీసు

1) నాగసింధు స్పిన్నింగ్ &జిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నాగ సింధు స్పిన్నింగ్ & జిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నెం.1079/2 మెయిన్ రోడ్, కృష్ణరావుపాలెం, మైలవరం విజయవాడ, విజయవాడ-521230, ఆంధ్రప్రదేశ్. **ఇక్కడ కుడా:** డోర్ నెం.234, 235, 236 (పత్రం ప్రకారం) 234, 235, 236-1-63-68ఎ, రెండు రామ మందిరాల వీధి, రెవెన్యూ వార్డ్ నెం.8, మంగళగిరి గుంటూరు-522503, **2) కాండ్రు ప్రమీల,** 8-68 వీధి రెండు, రామ మందిరాల వీధి, చర్చి దగ్గర గుంటూరు-522503, ఆంధ్ర ప్రదేశ్, **3) కాండ్రు లక్ష్మి,** 8-68ఎ, కాండ్రు వారి వీధి రెండు, రామ మందిరాల వీధి, మంగళగిరి గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్, **4) వెంకటనాగ మల్లేశ్వరరావు కాండ్రు,** 8-68ఎ, కాండ్రు వారి వీధి రెండు రామ మందిరాల వీధి, మంగళగిరి, గుంటూరు-522503, ఆంధ్రప్రదేశ్, **5) కాండ్రు సత్యనారాయణ,** 8-68ఎ, కాండ్రు వారి వీధి రెండు, రామ మందిరాల వీధి, మంగళగిరి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్, **6) కాండ్రు నాగ మల్లేశ్వరమ్మ,** డి.నెం.8-68ఎ, కాండ్రు వారి వీధి, రెండురామ మందిరాల వీధి, మంగళగిరి, గుంటూరు-523503, ఆంధ్రప్రదేశ్., **7) కాండ్రు శంకరరావు,** డి.నెం.8-68ఎ, కాండ్రు వారి వీధి, రెండురామ మందిరాల వీధి, మంగళగిరి, గుంటూరు-522503 ఆంధ్రప్రదేశ్.

విషయం: ప్రీ-సేల్ నోటీసు

రిఫరెన్స్: నాగసింధు స్పిన్నింగ్ & జిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున రుణ ఖాతా నెం.7392238కు సంబంధించి.

పైన పేర్కొన్న సదుపాయాన్ని పొందేందుకు, మీరు క్రింద మరింత ప్రత్యేకంగా వివరించిన షెడ్యూలు ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్‌లను తనఖాగా ఉంచడం ద్వారా రుణ ఖాతా నెం.7392238 కింద క్రెడిట్ సదుపాయాన్ని మీరు పొందారు.

రికార్డుల ప్రకారం, మీరు వడ్డీ చెల్లింపులు మరియు సదుపాయం యొక్క ప్రధాన వాయిదాలలో డిఫాల్ట్‌గా ఉన్నారు మరియు మీ లోన్ ఖాతా నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. దానికి అనుగుణంగా మేము సెక్షన్ 13(2) ప్రకారం **16.01.2023 తేదీన డిమాండు నోటీసును** జారీ చేసాము, దీని ద్వారా **16.01.2023** నాటికి **రూ.5,12,93,411 (రూపాయలు ఐదుకోట్ల పన్నెండులక్షల తొంభైమూడు లక్షల నాలుగువందల పదకొండు మాత్రమే)** చెల్లింపు తేదీవరకు దానిపై తదుపరివడ్డీ, ఇతర ఖర్చులను చెల్లించవలెనని మీకు తెలుసు. అయితే, మీరు పైనపేర్కొన్న నోటీసును పాటించలేదు మరియు తత్ఫలితంగా, 25.03.2023నాటి స్వాధీనతా నోటీసు ద్వారా పైనపేర్కొన్న ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోవాల్సి వచ్చింది మరియు **09-12-2024**న షెడ్యూలు ఆస్తిని భౌతికంగా స్వాధీనంలోకి తీసుకున్నారు. మేము క్యాప్షన్ చేయబడిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నామని మీకు తెలుసు మరియు సెక్యూరిటీఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 సబ్ రూల్(5) &(6)తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) (ఎ) క్రింద ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా లేదా పబ్లిక్ వేలం నిర్వహించడం ద్వారా లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా క్యాప్షన్ చేయబడిన ఆస్తిని విక్రయించడానికి మాకు అధికారం ఉంది: ఇప్పుడు, దయచేసి **12.12.2024** నాటికి **రూ.5,69,96,457/-** మొత్తాలు మీ లోన్ ఖాతాలో పూర్తి బాకీపడిన బకాయి ఉంది అని గమనించగలరు మరియు **రూ.5,69,96,457/-** లను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించవలసిందిగా మీరందరూ కోరుతున్నారు, విఫలం చెందితే క్యాప్షన్ స్థిరాస్తి పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడుతుంది.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)తో చదవగల సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) & (6) క్రింద పూర్తి బకాయిలు, అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో చెల్లించుటకు ముప్పైరోజుల నోటీసు మీకు ఇవ్వబడుతున్నది, విఫలమైతే మీ రుణ ఖాతాలో ఉన్న బాకీని రికవరీలో భాగంగా తనఖా ఆస్తిని అమ్మకానికి పెట్టడానికి మేము ఉంచుతామని దయచేసి గమనించండి.

సెక్యూరిటీల షెడ్యూల్-1: ఐటం నెం.1: పత్రం నెం.7484/2011: మంగళగిరి, మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డోర్ నెం.8-69 కలిగిన మున్సిపల్ వార్డు నెం.8లోని డి.నెం.234, 235, 236లోని 57.66 చ.గ.ల విస్తీర్ణంతో సైటులోని ఆస్తి మొత్తం. సరిహద్దులుగా: ఉత్తరం: వెనిగళ్ల వీర రాఘవులు ఆస్తి, దక్షిణం: కాండ్రు శంకరరావు ఆస్తి, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: జొన్నాదుల భాస్కరరావు ఆస్తి.

సెక్యూరిటీల షెడ్యూల్-2: ఐటం నెం.2: పత్రం నెం.786/1996:మంగళగిరి, మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డోర్ నెం.8-69 కలిగిన మున్సిపల్ వార్డు నెం.8లోని (మండల సర్వేయర్, మంగళగిరిచే జారీచేసిన ఎండోర్స్‌మెంట్ తదతేది.24.04.2019 ప్రకారం) డి.నెం.234, 235, 236లోని 294.3చ.గ.ల విస్తీర్ణంతో సైటులోని ఆస్తి మొత్తం. సరిహద్దులుగా: ఉత్తరం: కొంత మేరకు విక్రేత ఆస్తి మరియు కొంత మేరకు కె. వీరంజమ్మ ఆస్తి 78.0 అ.లు, దక్షిణం: దామర్ల వెంకట సుబ్బమ్మ ఆస్తి 79.0 అ.లు, తూర్పు: మునిసిపల్ బజార్ 31.0 అ.లు, పడమర: దామర్ల ఆస్తి వెంకట సుబ్బమ్మ 36.6 అ.లు

తేది:12-12-2024
ప్రదేశం:మంగళగిరి

సం/- అధీకృత అధికారి,
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత : 1) మెస్సర్స్ యస్.ఆర్. మెడికల్ & ఇంజనీరింగ్ సర్వీసెస్, యజమాని : శ్రీ యర్రద్ల శ్రీనివాసులు (చనిపోవుటచేత), చట్టబద్ధమైన వారసులు యర్రద్ల శ్రీనివాసులు : శ్రీమతి యర్రద్ల వాసవిలత (ఫర్ సెల్ఫ్ మరియు ఆన్ బిహఫ్ ఆఫ్ శ్రీ యర్రద్ల ప్రసీన్ రెడ్డి - మైనర్ కుమారుడు మరియు శ్రీ యర్రద్ల శశాంక్ రెడ్డి - మైనర్ కుమారుడు), డి.నెం.133-10-2399, పాండురంగ నగర్, 1వ లైను, అమరావతి రోడ్, గుంటూరు, 2) మెస్సర్స్ యస్‌ఆర్ ఇండస్ట్రీస్ తరపున యజమానురాలు : శ్రీమతి యర్రద్ల వాసవిలత, డి.నెం. 133-10-2399, పాండురంగ నగర్, 1వ లైను, అమరావతి రోడ్, గుంటూరు, 3) శ్రీ షేక్ అబ్దుల్ గఫూర్ (హామీదారు మెస్సర్స్ యస్.ఆర్. మెడికల్ & ఇంజనీరింగ్ సర్వీసెస్), తండ్రి : షేక్ అబ్దుల్ సత్తార్, డి.నెం.11-956/3, 1వ లైను, మునిస్వామి నగర్, నగరాలు, అమరావతి రోడ్, గుంటూరు, 2) శ్రీ యర్రద్ల శ్రీనివాసులు (చనిపోవుటచేత)- సహ అభ్యర్థి/ హామీదారు, చట్టబద్ధమైన వారసులు యర్రద్ల శ్రీనివాసులు : శ్రీమతి యర్రద్ల వాసవిలత (ఫర్ సెల్ఫ్ మరియు ఆన్ బిహఫ్ ఆఫ్ శ్రీ యర్రద్ల ప్రసీన్ రెడ్డి - మైనర్ కుమారుడు మరియు శ్రీ యర్రద్ల శశాంక్ రెడ్డి - మైనర్ కుమారుడు), డి.నెం.133-10-2399, పాండురంగ నగర్, 1వ లైను, అమరావతి రోడ్, గుంటూరు.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ యర్రద్ల శ్రీనివాసులు (చనిపోవుటచేత) చట్టబద్ధమైన వారసులు యర్రద్ల శ్రీనివాసులు : శ్రీమతి యర్రద్ల వాసవిలత (ఫర్ సెల్ఫ్ మరియు ఆన్ బిహఫ్ ఆఫ్ శ్రీ యర్రద్ల ప్రసీన్ రెడ్డి - మైనర్ కుమారుడు మరియు శ్రీ యర్రద్ల శశాంక్ రెడ్డి - మైనర్ కుమారుడు) ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **సెక్షన్ 13(2) క్రింద ది.05-10-2021 న డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.25-01-2022 న** సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖావుంచబడిన స్థిరాస్థి వివరములు: ఆస్తి నెం.1 : (గుంటూరు యస్‌ఆర్‌ఒ లో ది.07-09-2011న రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం.10596/2011 ప్రకారం) గుంటూరు, అమరావతి రోడ్డు, బివిఆర్ కన్వెన్షన్ హాల్ ఎదురు రోడ్డు, పాండురంగ నగర్, మొదటి లైను ఎక్స్‌టెన్షన్, గుంటూరు లోని డి.నెం.251/సి, డోర్ నెం.133-10-2300, ప్లాట్ నెం.17 వద్దగల **శ్రీ యర్రద్ల శ్రీనివాసులు, తండ్రి : లక్ష్మి నరసింహా రెడ్డి (లేటు)** పేరున గల 182.1/2 చ॥గ॥లు విస్తీర్ణము గల స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** 32 అ.ల వెడల్పు గల రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.16, **ఉత్తరం :** ప్లాట్ నెం.18 & 15, **దక్షిణం :** యర్రద్ల శ్రీనివాసులు యొక్క ఆస్తి.

ఆస్తి నెం.2 : (గుంటూరు యస్‌ఆర్‌ఒ లో ది.07-06-2013 న రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం.6902/2013 ప్రకారం) గుంటూరు, అమరావతి రోడ్డు, నగరాలు, బివిఆర్ కన్వెన్షన్ హాల్‌కు ఎదురు రోడ్డు, పాండురంగ నగర్ ఎక్స్‌టెన్షన్, 1వ లైను, రెడ్డిపాలెం లోని డి.నెం.251/సి, ప్లాట్ నెం.16, డోర్ నెం.133-10-2300 నందు **శ్రీ యర్రద్ల శ్రీనివాసులు, తండ్రి : లక్ష్మి నరసింహా రెడ్డి (లేటు)** పేరున గల 177.00 చ॥గ॥లు లేదా 147.98 చ॥మీ॥ల విస్తీర్ణము గల స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.17, **పడమర :** 50 అ॥ వెడల్పుగల డొంక, **ఉత్తరం :** ప్లాట్ నెం.14 & 15, **దక్షిణం :** యర్రద్ల శ్రీనివాసులు యొక్క ఆస్తి. అక్షాంశ రేఖాంశములు : 16.323955, 80.441386.

స్థలం : విజయవాడ
తేది : 04-12-2024

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

బిజెపి ఏలుబడిలో విస్తరిస్తున్న అవినీతి చెద

- దిగజారిపోతున్న భారత్ పరిస్థితి - పొరుగు దేశాల కంటే దారుణం

న్యూఢిల్లీ : గత సంవత్సరపు అవినీతి సూచికలో మన దేశం ఏకంగా 17 స్థానాలు కోల్పోయింది. యుపిఎ2 పాలనలో దేశంలో కుంభకోణాలు, అవినీతి పెరిగిపోయాయంటూ ఆందోళనలు మిన్నంటిన సందర్భాన్ని తనకు అనుకూలంగా మార్చుకొని తాము అధికారంలోకి వస్తే అవినీతిని కడిగిపారేస్తామని, నల్ల ధనాన్ని విదేశాల నుంచి రప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షల సొమ్ము జత చేస్తామంటూ గొప్పలు దట్టించిన బిజెపి అధికారంలోకి వచ్చాక చేతులు దులిపేసుకుంది. అవినీతి నియంత్రణ కాదు కదా ఇంకా పాలనా వ్యవస్థలో మూలమూలకూ అమ్యామ్యాల జాఢ్యాన్ని విస్తరింపజేసింది.

క్విడ్ ప్రోకోకు వీలు కల్పించే 'ఎన్నికలు బాండ్లు' వంటి అప్రజాస్వామిక విధానాలను నేరుగా కేంద్ర ప్రభుత్వమే అమల్లోకి తీసుకొచ్చి న్యాయస్థానాల్లో చీత్కారాలు ఎదుర్కొంది. ఫలితంగా అవినీతిని ఎదుర్కోవడంలో ఇరుగుపొరుగు దేశాల కంటే అధ్వాన్నమైన స్థితికి దిగజారిపోయింది. అవినీతి సూచికలో భారత్ ర్యాంక్ భారీగా పతనమైంది. పొరుగు దేశాలైన చైనా, భూటాన్, సింగపూర్, మలేసియా ఈ సమస్యను ఎదుర్కోవడంలో మంచి విజయాలు సాధించాయి. మోడీ సర్కార్



ఏలుబడిలో భారత్ మాత్రం అధ్వాన్నమైన పరిస్థితికి దిగజారిపోతోంది.

దిగజారుడే

ప్రపంచంలో ప్రధానంగా రెండు సంస్థలు అవినీతిపై సమాచారాన్ని ప్రచురిస్తున్నాయి. అవే ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ (టీఐ), ప్రపంచబ్యాంక్. ప్రపంచబ్యాంక్ తన పరిపాలనా సూచికలో భాగంగా అవినీతి సమాచారాన్ని అందిస్తోంది. 2023లో అవినీతి సూచికలో భారత్ స్థానం 93 (మొత్తం దేశాలు 180). 2018లో ఈ ర్యాంక్ 85గా ఉండేది. 2016లో మన దేశం 79వ ర్యాంకులో ఉంది. అంటే ప్రతి సంవత్సరం అవినీతిలో భారత్ ర్యాంక్ దిగజారుతోందే తప్ప మెరుగుపడుతోంది లేదు. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమిటంటే గత కొన్ని సంవత్సరాల కాలంలో దేశంలో అవినీతి పెరగడమో లేదా ఇతర దేశాలు తమ పరిస్థితిని మెరుగుపరచుకోవడమో జరిగింది.

చైనాతో పోలిస్తే...

చైనా సమాజంలో ఒకప్పుడు పెద్ద ఎత్తున అవినీతి జరిగేది. 2014లో ఆ దేశపు ర్యాంక్ 100. అయితే 2023లో ఆ దేశంలో అవినీతి తగ్గిపోయి దాని స్థానం 76కు మెరుగుపడింది. అదే కాలంలో భారత్ ర్యాంక్ ఎనిమిది పాయింట్లు దిగజారింది. చైనా ఆరు పాయింట్లు మెరుగుదల సాధిస్తే భారత్ కేవలం ఒక పాయింట్ మాత్రమే మెరుగుదల నమోదు చేసింది. పొరుగున ఉన్న సింగపూర్, మలేసియా కూడా ఎప్పుడూ మంచి ఫలితాలే సాధిస్తున్నాయి. సుపరిపాలనకు సంబంధించిన ప్రపంచబ్యాంక్ సూచిక కూడా ఇదే విషయాలు చెప్పింది. అవినీతిని అదుపు చేసే విషయంలో 2014లో చైనా 45.7 పర్సంటైల్ ర్యాంక్ సాధిస్తే గత సంవత్సరం అది 54.2కు మెరుగుపడింది. అదే సమయంలో భారత్ పర్సంటైల్ ర్యాంక్ 39.9 నుండి 41.5కు స్వల్పంగా మాత్రమే పెరిగింది. భారత్‌లో అవినీతి తగ్గడం లేదు సరికదా దానిని అదుపు చేసే విషయంలో చైనా కంటే దారుణమైన ఫలితాలు చూపిస్తోంది.

బిజెపి పాలనలో శాఖలన్నింటా అవినీతి కంపే

భారత్‌లో అవినీతిపై గత సంవత్సరం టిఐ సంస్థ ఓ అధ్యయనం నిర్వహించింది. బిజెపి పాలనలో ఇందుగలడందు లేడన్నట్లు దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలు...పోలీస్, రెవెన్యూ, దిగువ స్థాయిలోని న్యాయ వ్యవస్థ, విద్య, ఇంజినీరింగ్...ఇలా అన్ని శాఖలూ అవినీతి నిలయాలుగా మారాయని టిఐ స్పష్టం చేసింది. దేశంలో ఆర్థిక వ్యవస్థ విస్తరించబడుతుంటే జాతీయ రహదారులు, విద్యుత్ ప్లాంట్లు, విమానాశ్రయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవులు, భారీ గృహనిర్మాణ పథకాలు, పట్టణీకరణ ప్రాజెక్టులు...ఇలా అనేక మౌలిక సదుపాయాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఈ ప్రాజెక్టులలో భారీగా అవినీతి చోటుచేసుకుంటోంది.

క్రోనీ కేపటలిస్టుల వల్లే అవినీతి రాజ్యం

ఇదివరకు పెట్టుబడిదారులు తమ పెట్టుబడులేవో తాము పెట్టుకొని పరిశ్రమలు నడుపుకుంటూ రాజకీయాలను ప్రభావితం చేస్తుండేవారు. కానీ ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లో పెట్టుబడిదారులే క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. శత కోటీశ్వర్లే ప్రజా ప్రతినిధులుగా రాజ్యమేలుతున్నారు. దీంతో ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ అనుకూలంగా ఉంటున్నాయి. ఎన్నికల వేళ ఇదే పెట్టుబడిదారులు కోట్ల కుమ్మరించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యపాల్జేస్తున్నారు. ఇక్కడే క్విడ్ ప్రోకో మొదలవుతుంది. భారీగా వివరాలు ముట్టజెప్పే కంపెనీలు, సంస్థలకు పాలకులు వివిధ కాంట్రాక్టులు కట్టబెడుతుంటారు. సెంటర్ ఆఫ్ మీడియా స్టడీస్ అంచనా ప్రకారం 2019 లోక్‌సభ ఎన్నికల్లో వివిధ పార్టీలు కలిసి రూ.50,000 కోట్లు ఖర్చు చేశాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ఈ వ్యయం లక్ష కోట్లకు చేరిందని అంచనా.



నిరసనకారులను తరిమితరిమి కొడుతున్న పోలీసులు

పర్భనిలో కొనసాగుతున్న ఉద్రిక్తత

- ఆందోళనలకు ఆజ్యం పోస్తున్న ప్రభుత్వం
- 40 మంది అరెస్టు

ముంబయి: మహారాష్ట్రలోని పర్భని వద్ద రాజ్యాంగం ప్రతిమను ధ్వంసం చేసిన నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతూనేవున్నాయి. గురువారం కూడా పలుచోట్ల నిరసన ప్రదర్శనలు జరిగాయి. రాజ్యాంగ ప్రతిమను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం చేపట్టిన బంద్ సందర్భంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. శాంతియుత ప్రదర్శనలు నిర్వహిస్తున్న నిరసనకారులపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడటంతో కొందరు వాహనాలను ధ్వంసం చేశారు. దీనిని సాకుగా చూపి బిజెపి ప్రభుత్వం 40 మంది పైగా అరెస్టు చేసింది. ఈ అరెస్టులను ఖండిస్తూ పలువురు అంబేద్కరిస్టులు మళ్లీ ఆందోళనలకు పిలుపునిచ్చారు. దీంతో పర్భనిలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై ప్రభుత్వం కావాలనే కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని వంచిత్ బహుజన్ ఆఘాడి (విబిఎ) అధ్యక్షులు ప్రకాశ్ అంబేద్కర్ విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాంగ ప్రతిమను ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని ప్రకాశ్ అంబేద్కర్ కోరారు.

దేశాన్ని అమ్మనీయం



పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తున్న ప్రతిపక్షాల ఎంపీలు

- పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన
- అదానీ ముడుపుల వ్యవహారంపై జెపిసికి పట్టు
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ నోటీస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'దేశాన్ని అమ్మనీయం'(దేశ్ బిక్నే నహి దేంగే) అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపిల నినాదాలతో గురువారం పార్లమెంట్ ఆవరణ దద్దరిల్లింది. అదానీ ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణ కోసం పట్టుబడుతూ ఇండియా బ్లాక్ పార్టీలు గురువారం వినూత్నంగా ఆందోళన చేపట్టారు. 'దేశ్ బిక్నే నహి దేంగే' అని హిందీలో ఒక్కో అక్షరంతో రాసిన ఉన్న ఒక్కో ప్లకార్డుతో ఆందోళన చేపట్టారు. సభకు వెళ్లే ప్రధాన గేటు మకర ద్వారం, సంసద్ భవన్ (ఓల్డ్ పార్లమెంట్ భవనం) ముందు ప్రతిపక్ష ఎంపిలంతా మానవహారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ, అదానీకి వ్యతిరేకంగా నినాదాల హోరెత్తించారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, శివసేన, డిఎంకె, ఎన్‌సిపి, ఆప్, కేరళ కాంగ్రెస్, జెఎంఎం, ఐయుఎంఎల్ తదితర పార్టీల ఎంపిలు పాల్గొన్నారు. అదానీ ముడుపుల వ్యవహారంపై జెపిసితో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సుముఖంగా లేని కేంద్ర ప్రభుత్వం, ప్రజల దృష్టి మరల్చేలా వ్యవహరిస్తుందని, ఉభయ సభలను ఉద్దేశపూర్వకంగానే వాయిదా వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉభయ సభల్లోనూ ఆందోళన

గురువారం కూడా పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పర్వం తొక్కాయి. సభలు ప్రారంభమైన క్షణం నుంచే అధికార, ప్రతిపక్ష ఎంపిలు ఆందోళనలతో గందరగోళం నెలకొంది. దీంతో లోక్‌సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తరువాత మరోసారి మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి సంబంధాలు ఉన్నట్లు బిజెపి ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తరువాత, జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. కాంగ్రెస్ ఎంపి జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బిజెపికి సంబంధాలు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని స్పీకర్ చైర్‌లో ఉన్న జగదంబికా పాల్ తెలిపారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు ఆందోళన ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ఎంపి కె.సి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎటువంటి నిబంధన లేకుండానే జీరో అవర్‌లో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలను విమర్శించారని, అయినా వాటిని రికార్డుల్లో ఉంచారని అని గుర్తు చేశారు. ప్రతిపక్ష సభ్యులు నిబంధన ప్రకారమే మాట్లాడితే, ఆ వ్యాఖ్యలను తొలగిస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. పక్షపాత ధోరణి పనికి రాదని, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించడం తగదని విమర్శించారు. ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బిజెపి నేత నిశికాంత్ దూబే ఆరోపించారు. దేశాన్ని నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మరోవైపు రాజ్యసభలో ఇదే తంతు నడిచింది. అధికార, ప్రతిపక్షాలు ఆందోళనల నడుమ సభ వాయిదాల పర్వం తొక్కింది. గురువారం ప్రారంభమైన సభలో కేంద్ర మంత్రి, సభా నాయకుడు జెపి నడ్డా మాట్లాడుతూ ప్రతిపక్షాలపై విమర్శలు చేశారు. సభకు తరచూ అంతరాయం ఏర్పడుతుందని, అందుకు ప్రతిపక్షమే కారణమని విమర్శించారు. దీంతో ప్రతిపక్షాలు కూడా ఆందోళనకు దిగాయి. మరోవైపు నడ్డా మాట్లాడిన తరువాత ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు ప్రయత్నించారు. కానీ అవకాశం ఇవ్వకుండా మధ్యాహ్నం 2 గంటలకు సభను వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలో కూడా గందరగోళం నెలకొనడంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ నోటీస్

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రతిపక్ష ఎంపిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు తాము అనర్హులమన్న ఆయన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చారు. ప్రతిపక్షాలకు చెందిన సుమారు 60 మంది ఎంపిలు సభా హక్కుల తీర్మానానికి మద్దతు తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం రాజ్యసభలో మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులను విమర్శించారు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధంఖర్‌పై ప్రతిపక్షాల విమర్శలను వ్యతిరేకించారు. ఈ సందర్భంగా 'మీరు కుర్చీని గౌరవించలేకపోతే, ఈ సభలో సభ్యులుగా ఉండే హక్కు మీకు లేదు' అని ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి అన్నారు. దీనిపై టిఎంసి ఎంపి సాగరికా ఘోష్ దీనిపై స్పందించారు. ప్రతిపక్ష ఎంపిలు రాజ్యసభలో ఉండేందుకు అనర్హులన్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చామన్నారు. ఈ తీర్మానంపై 60 మంది ప్రతిపక్ష ఎంపిలు సంతకం చేసినట్లు తెలిపారు. మరోవైపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభను సజావుగా నడపడానికి కృషి చేయడం లేదని, దీనికి బదులు ప్రతిపక్షాలను పదేపదే అవమానించడాన్ని ఆయన ఎంచుకున్నారని సాగరికా ఘోష్ విమర్శించారు. 'ప్రతిపక్ష సభ్యులను రిజిజు అవమానించారు. పార్లమెంటు లోపల, బయట వ్యక్తిగత పదాలు ఉపయోగించారు. ఆయన ఉన్నత పదవికి ఇది తగనిది. తన పదవిని ఆయన పూర్తిగా దుర్వినియోగం చేయడమే' అని ఆమె అన్నారు.

ప్రాణాలు తోడేస్తున్న వాయు కాలుష్యం

- ఏటా 15 లక్షల మంది బలి

న్యూఢిల్లీ : వాయు కాలుష్యం... ప్రజానీకాన్ని ఊపిరాడకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏటా లక్షలాది మంది ప్రాణాలను హరిస్తోంది. మరెంతమందినో ఆస్పత్రుల పాలు చేస్తోంది. 2009-2019 మధ్యకాలంలో ఏటా పదిహేను లక్షల మందిని వాయు కాలుష్యం కాటేసిందని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్ జరిపిన అధ్యయనం తెలిపింది. హర్యానాలోని అశోకా యూనివర్సిటీ, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ పరిశోధకులు ఈ అధ్యయనంలో భాగస్వాములయ్యారు. దేశంలోని మొత్తం 140 కోట్ల జనాభా అత్యంత ప్రమాదకరమైన పీఎం2.5 కాలుష్య స్థాయి కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ స్థాయిలో ఉన్న గాలిని పీలిస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గుండె జబ్బులు, ఆస్థమా, తక్కువ బరువుతో జన్మించడం వంటి ఇబ్బందులు కలుగుతాయి. కంటిచూపు కూడా దెబ్బతినవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన కాలుష్య స్థాయి కంటే ఇది అధికం. దేశ జనాభాలో సుమారు 82 శాతం మంది వార్షిక సగటు పీఎం2.5 స్థాయిలు కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని, ఇది ఇండియన్ నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ (క్యూబిక్ మీటరుకు 40 మైక్రాన్లు) చేసిన సిఫార్సు కంటే ఎక్కువని పరిశోధక బృందం తెలిపింది. క్యూబిక్ మీటరుకు పది మైక్రాన్ల పీఎం2.5 కాలుష్యంలో వార్షిక పెరుగుదల ఉన్నట్లయితే ఏటా మృత్యువాత పడే వారి సంఖ్య 8.6 శాతం పెరుగుతుందని కూడా పరిశోధకులు చెప్పారు.

వాయు కాలుష్యం కారణంగా దీర్ఘకాల ఇబ్బందులు తప్పవని, దేశంలో సంభవిస్తున్న మరణాలు భయాందోళనలు కలిగిస్తున్నాయని పరిశోధక బృందం తెలిపింది. దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రజలు పీఎం2.5 కాలుష్యానికి గురవుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యల్ప వార్షిక స్థాయి (2019లో క్యూబిక్ మీటరుకు 11.2 మైక్రాన్లు), అత్యధిక వార్షిక స్థాయి (2016లో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోనూ, రాజధాని న్యూఢిల్లీలోనూ క్యూబిక్ మీటరుకు 119 మైక్రాన్లు) నమోదైందని పరిశోధకులు వివరించారు.

ప్రజాస్వామ్యానికి, ఫెడరలిజానికి చేటు

జమిలి ఎన్నికల ప్రతిపాదనపై ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ: ఒక దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ ప్రతిపాదన ఫెడరలిజాన్ని బలహీనపరచి, కేంద్రంలో చేతిలో అధికారం కేంద్రీకరించబడుతుందని ప్రతిపక్ష పార్టీలు పేర్కొన్నాయి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం, ప్రస్తుతపార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే దీనిని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుండడంతో ప్రతిపక్షాలు దీనికి వ్యతిరేకంగా బలంగా గొంతెత్తాయి.ఒక దేశం ఒకే ఎన్నిక భావన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను, ఫెడరల్ స్ట్రక్చర్‌ను దెబ్బతీస్తుందని సిపిఎం వ్యాఖ్యానించింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల ఐదేళ్ల పదవీ కాలపరిమితిని నిర్దేశించిన రాజ్యాంగ స్కీమ్‌ను ఇది ఉల్లంఘించడమే. ఎన్నికైన చట్ట సభల, రాష్ట్రాల హక్కులను కాలరాయడమేనని సిపిఎం విమర్శించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, జమిలి ఎన్నికల ప్రతిపాదనను తమ అసమ్మతిని ఇప్పటికే తెలియజేశామని అన్నారు. ఒక దేశం ఒకే ఎన్నిక భావన ప్రజాస్వామ్య వ్యతిరేకం అని అభివర్ణించారు. లోక్‌సభలో ఆ పార్టీ డిప్యూటీ లీడర్ గౌరవ్ గగోయ్ మాట్లాడుతూ, క్లిష్టమైన అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకు బిజెపి ఈ బిల్లును తీసుకొచ్చిందని విమర్శించారు. జమిలి ఎన్నికల ప్రతిపాదన మన దేశ సమాఖ్య వ్యవస్థ స్వభావంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలను విడివిడిగా నిర్వహించేలా ఎన్నికల సంఘంపై ఒత్తిడి తెచ్చిన మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత మమతా బెనర్జీ మాట్లాడుతూ , ఇది ప్రజాస్వామ్యంపై క్రూరమైన దాడిగా అభివర్ణించారు. ఢిల్లీ నియంతృత్వానికి బెంగాల్ ఎన్నడూ తలొగ్గబోదని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందిస్తూ, ఇది అసాధ్యం, అప్రజాస్వామికమూ అని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ స్వరాలను నొక్కేసి, కేంద్ర పెత్తనం పెరగడానికే ఇది దారి తీస్తుందని అన్నారు. భారత ప్రజాస్వామ్యంపై జరిగే ఈ దాడిని శాయశక్తులా ప్రతిఘటిస్తామని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ మాట్లాడుతూ, ఈ బిల్లు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం పన్నిన ఎత్తుగడగా దీనిని అభివర్ణించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు మాట్లాడుతూ, 2017లో తమ పార్టీ ఈ భావనకు మద్దతు ఇచ్చినప్పటికీ, మరింత స్పష్టత కోసం వేచి చూస్తున్నామని అన్నారు. 'మేము ఫెడరలిజం దృఢమైన ప్రతిపాదకులం... ఈ బిల్లులో ఏముందో చూడాలి' అని ఆయన చెప్పారు.

అదాని లబ్ధి మాని వినియోగదార్లకు మేలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని, ఆ మొత్తాన్ని అందుకు బాధ్యులై లంచాలు తీసుకున్న నేతలు, అధికారుల నుండి వసూలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం ఆ ఒప్పందం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.3,850 కోట్ల భారం పడుతుందని, అందుకు బాధ్యులైన నేతలు, అధికారుల నుండి ఆ మొత్తాన్ని వసూలు చేయాలని సూచించారు. అదానికి లాభం కలిగించేందుకు ఉద్దేశించిన స్మార్ట్‌మీటర్ల ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవాలని, అదాని కంపెనీలకు కట్టబెట్టిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. 2014 నుండి అదాని కంపెనీలకు భూములను, ఇతర వనరులను ఉదారంగా అప్పగించారని, అటువంటి వాటన్నింటి మీదా నిష్పక్షికమైన దర్యాప్తు నిర్వహించాలని ఇఎఎస్ శర్మ సూచించారు.

కొత్త వ్యాజ్యాలు స్వీకరించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎలా జోక్యం చేసుకుంటాయి? ఈ కేసు మా ఎదుట పెండింగులో ఉండగా, దానిని మేము పరిశీలిస్తున్న సమయంలో ఏ ఇతర కోర్టు అయినా దానిని చేపట్టడం సమంజసం, న్యాయసమ్మతం అవుతుందా?' అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. చట్టం పరిధిని తాము పరిశీలిస్తున్నామని, ఈ దశలో సర్వే నిర్వహించడం సహా ఎలాంటి తుది ఆదేశాలు జారీ చేయరాదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి విచారణ తేదీ వరకూ మధ్యంతర లేదా తుది ఆదేశాలు జారీ చేయవద్దని నిర్దేశించారు. కొన్ని సూత్రాలను నిర్దేశిస్తూ ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు అమలులో ఉన్నప్పుడు సివిల్ కోర్టులు సుప్రీంకోర్టుతో పోటీ పడకూడదని విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథన్ వ్యాఖ్యానించారు. కాగా వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్న 18 కేసుల విచారణ సుప్రీంకోర్టు ఆదేశాలతో నిలిచిపోతుంది.

ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేంద్రం అభిప్రాయం తీసుకోకుండా ఎలాంటి నిర్ణయానికి రాలేమని తెలిపింది. 1947 ఆగస్ట్ 15వ తేదీ తర్వాత ప్రార్థనా స్థలాల మత స్వభావంలో మార్పులు చేయడాన్ని 1991వ సంవత్సరపు చట్టం నిషేధిస్తోంది. మొఘలుల పాలనలో అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి మసీదులు నిర్మించారని హిందూత్వ వాదులు ఆరోపించారు. ఆయా ప్రదేశాలను తిరిగి హిందూ సంస్థలకు అప్పగించాలంటూ పలు కోర్టుల్లో వారు పిటిషన్లు దాఖలు చేశారు.

భాగస్వామ్య భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి సమస్య పునరావృతం కాకూడదని చెప్పారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులోనూ స్పష్టత లేకుండా ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండురోజులపాటు జరిగిన కలెక్టర్ల సమావేశంలో కీలకంగా పరిపాలనలో ఆదాయాన్ని ఎలా రాబట్టాలనే అంశాలపైనే ఎక్కువగా దృష్టి సారించారు. ముఖ్యంగా పారిశ్రామిక రంగాలకు భూములు కేటాయించడంపై ప్రధాన దృష్టి సారించారు. టూరిజం ప్రమోషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

భాగస్వామ్య భూసేకరణ అంటే

ప్రస్తుతం పరిశ్రమలకు భూములు ఇవ్వాలంటే 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరించి ఇవ్వాల్సి ఉంది. వీటిని తుంగలో తొక్కుతూ గత ప్రభుత్వాలు నెగోషియేషన్ పాలసీని తీసుకొచ్చాయి. దీనిలో కలెక్టర్లు ఎక్కడ కావాలనుకుంటే అక్కడ భూములు తీసుకునే విధంగా ప్రత్యేక అధికారాలు కల్పించింది. రైతులు తమ భూములకు నిర్ణయించిన ధరను చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కల్పించారు. అది కూడా 2013 భూసేకరణ చట్టానికి విరుద్ధమే. ఇప్పుడు ప్రభుత్వంతో పనిలేకుండా రైతులే నేరుగా పారిశ్రామిక ప్రాంతాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని నిర్ణయించారు. అంటే నెగోషియేషన్ పాలసీకి కూడా తూట్లు పొడిచారు. ఫలానా చోట పారిశ్రామికవేత్త భూమి కావాలంటే కలెక్టర్ సూచన మేరకు అక్కడ పారిశ్రామిక ప్రాంతం ఏర్పాటుకు ప్రకటన ఇచ్చి, రైతులనే అక్కడ దానికి వీలుగా వారి భూములను స్వచ్ఛందంగా ఇస్తున్నట్లు ఒప్పందం చేసుకునేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన వ్యవహారమని భూసేకరణ అధికారి ఒకరు తెలిపారు.

సంబంధాల బలోపేతంపై భారత్ దృష్టి : రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ : సరిహద్దు దేశాలతో సంబంధాల బలోపేతంపై భారత్ దృష్టి పెట్టిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. గురువారం తనను కలిసిన నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో ఈ విషయాన్ని వెల్లడించారు. 'సరిహద్దు దేశాలకే మొదటి ప్రాధాన్యత' అనే విధానాన్ని భారత్ అవలంభిస్తుందని చెప్పారు. నేపాల్ ఆర్మీ సామర్థ్యాన్ని పెంచడానికి శిక్షణ, విన్యాసాలు, రక్షణ పరికరాల సరఫరా వంటి సహాయాన్ని అందిస్తామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. రెండు దేశాల మధ్య ఉన్న ధృడమైన ద్వైపాక్షిక సంబంధాలపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముందుగా గత 70 నుంచి వస్తున్న సంప్రదాయానికి అనుగుణంగా జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌ను భారత ఆర్మీ జనరల్‌గా రాజ్‌నాథ్ సింగ్ గౌరవించారు.

ఇమ్రాన్ దంపతులపై కొత్త తోషఖానా కేసు

- జైలులోనే విచారణ

ఇస్లామాబాద్: కొత్త తోషాఖానా కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీపై కోర్టు అభియోగాలను మోపింది. ఇమ్రాన్ ఖాన్ పై కత్తిగట్టిన పాక్ ప్రభుత్వం ఆయనను శాశ్వతంగా జైలులో ఉంచేందుకు ఒక కేసు తరువాత మరో కేసు బనాయిస్తున్నది. ఇమ్రాన్ దంపతులపై దాఖలైన తోషఖానా కేసుల పరంపరలో ఇది మూడవది. మొత్తంగా బనాయించిన కేసుల్లో ఏడవది. గత సంవత్సరం మే9న నిరసనల సందర్భంగా ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్స్‌పై దాడికి సంబంధించి పిటిఐ వ్యవస్థాపకుడు, ఇతర పార్టీ నాయకులపై అభియోగాలు మోపిన వారం రోజులకే ఈ కొత్త తోషఖానా కేసును తెరపైకి తెచ్చారు. గత ఏడాది ఆగస్టు5న ఇమ్రాన్‌ను అరెస్టు చేసినప్పటి నుండి ఆయనను జైలు నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రానీయరాదన్న దాంతో వరుస కేసులు పెట్టారు. ఆర్మీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు బెయిలు మంజూరు చేసినప్పటికీ ఇతర కేసుల్లో శిక్ష పడి అడియాలా జైలులోనే ఆయన ఉండాల్సి వచ్చింది. ఖరీదైన ఆభరణాలను అతి తక్కువ రేటుకు కొనుగోలు చేయడం ద్వారా అవినీతికి పాల్పడ్డారని ఇమ్రాన్‌పై మోపిన తాజా అభియోగం. ఈ కేసులో విచారణను ఇమ్రాన్ ఉంటున్న అడియాల జైలులోనే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారూఖ్ అర్జుమండ్ గురువారం నిర్వహించారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు ప్రస్తుతం బెయిలుపై ఉన్న ఇమ్రాన్ భార్య బుష్రా బీబీ తన న్యాయవాదితో కలసి హాజరయ్యారు. ప్రభుత్వం మోపిన తాజా అభియోగాలను ఇమ్రాన్, బుష్రా



ఇరువురూ తోసిపుచ్చారు. దీనిపై వాంగ్మూలాలను నమోదు చేసేందుకు ఈ నెల 18న కోర్టుకు రావాల్సిందిగా సాక్షులకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఇంతకుముందు 2023 మే10న మొదటి తోషఖానా కేసు ఆయనపై నమోదయింది. రెండవ తోషఖానా కేసు జనవరిలో నమోదయింది. ఫిబ్రవరిలో 19 కోట్ల పౌండ్ల అవినీతికి సంబంధించి మరో కేసు నమోదయింది. ఇటీవల సైనిక హెడ్ క్వార్టర్‌పై దాడి కేసు బనాయించారు. ఇమ్రాన్‌పై ఇంతకుముందు నమోదయిన రెండు తోషఖానా కేసులూ సస్పెండయ్యాయి. . కొత్త తోష్‌ఖానా కేసు కూడా అంతిమ దశకు చేరుకుంది. ఇమ్రాన్ దంపతులిరువురూ అకౌంటబులిటీ కోర్టు ఎదుట ఈ వారం తమ వాదనలు వినిపించనున్నారు. ఇమ్రాన్ తరపు న్యాయవాది గత నెలలో విచారణ సందర్భంగా ఈ ఆరోపణలను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. తోషఖానా పాలసీకి అనుగుణంగానే కానుకలను స్వీకరించారని అన్నారు. జులై 13న ఇద్దత్ కేసులో నిర్దోషులుగా వీరు బయటపడిన మరుసటి రోజే కొత్త తోషఖానా కేసు కింద వారిని తిరిగి జైలులో పెట్టారు



దక్షిణ గాజా స్ట్రిప్‌లోని ఖాన్ యూనిస్‌లో సహాయక వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో మరణించినవారి అంత్యక్రియల సందర్భంగా గుండెలవిసేలా విలపిస్తున్న కుటుంబ సభ్యులు

ఇజ్రాయిల్ క్రూర దాడుల్లో 38 మంది గాజా పౌరుల మృతి

గాజా సిటీ: పశ్చిమ దేశాల దన్ను చూసుకుని ఇజ్రాయిల్ పాశవిక దాడులు యథేచ్ఛగా సాగిస్తోంది. గాజా అంతటా ఇజ్రాయిల్ సైన్యం బుధవారం జరిపిన దాడుల్లో 38 మంది పాలస్తీనీయులు మరణించారు. బీట్ లాహియా టౌన్‌లో ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడులు ఎక్కువగా పౌర ఆవాసాలను లక్ష్యంగా చేసుకుని సాగించినవేనని గాజా అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో మానవతా సాయం అందించే కార్యకర్తలు పన్నెండు మంది చనిపోయారు.

ఇజ్రాయిల్ దళాలు చివరికి మానవతా సాయం అందించే కార్యకర్తలను కూడా లక్షం చేసుకున్నదనడానికి గురువారం నాటి దాడి ఒక నిదర్శనం. గగన తల, భూతల దాడులతో గాజాలో పెద్దయెత్తున విధ్వంసం సృష్టించింది. యుద్ధ పీడిత గాజా ప్రాంత పౌరులకు ఆహారం ఇతర నిత్యావసరాలు అందకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటోంది.

తక్షణ కాల్పుల విరమణ ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్

గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టగా మొత్తం 193 సభ్యులకు గాను 158 మంది దీనికి మద్దతు తెలిపారు. తొమ్మిది మంది వ్యతిరేకించగా, 13 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.



టైమ్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ట్రంప్

న్యూయార్క్ : ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ టైమ్స్ మ్యాగజిన్ ప్రతి యేటా ప్రకటించే 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా ఈ ఏడాది అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఎన్‌బిసి ఛానెల్‌లో ప్రసారమయ్యే 'టుడే' షోలో టైమ్స్ ప్రధాన సంపాదకులు శ్యామ్ జాకబ్స్ బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. '2024 సంవత్సరానికి గాను టైమ్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ట్రంప్ నిలిచారు. మంచికో..చెడుకో ఏదైతేనేం ట్రంప్ 2024లో అత్యంత ప్రభావిత వ్యక్తిగా నిలిచారు' అని జాకబ్స్ తెలిపారు.



మీకోసం

బెండకాయ వేపుడు చేసేటప్పుడు, అర చెక్క నిమ్మకాయ రసం వేస్తే ముక్కలు అతుక్కోకుండా ఉంటాయి. కూర కూడా రుచిగా ఉంటుంది.

జీవన సౌరభం

కెరటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. లేచి పడుతున్నందుకు కాదు.. పడినా లేస్తున్నందుకు..

జలతారు పక్షి

రంగురంగుల పక్షి
సైనిక విన్యాసాల పక్షి
తారాజువ్వలా ఎగిసే పక్షి
మూరెడు తోక గల పక్షి
సంబురాలను తెచ్చే పక్షి

విల్లులా వంగే పక్షి
బాణంలా దూసుకెళ్లే పక్షి
నక్షత్రంలా మెరిసే పక్షి
నెలవంక కళలెన్నో గల పక్షి
వానరంతో పోటీ పడే పక్షి


నాట్యం చేసే పక్షి
మేఘాలతో ఆటలాడే పక్షి
దారమే దారి దీపమైన పక్షి
జలతారు కాగితపు పక్షి



రెపరెపలాడే జెండాలా ఎగిరే పక్షి

నేనే నేనే
స్వేచ్ఛగా ఎగిరే గాలిపటాన్ని
బాల్యం జ్ఞాపకాలను
మాంజాలా చుట్టేస్తా
చరకా పేటికలో దాచేస్తా..!


– డా.నీరజ అమరవాది,
98491 60055



దారి చూపండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న రెండు ట్రక్కులు, ఓడ మీదకి వెళ్లాలి. కాస్త దారి చూపరూ!

నేను గీసిన బొమ్మ





టి.వీక్షిత్,
2వ తరగతి,
సత్యా ది స్కూల్,
తిరుపతి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడి: chinnaarips@gmail.com

అవకాశాలు సృష్టించుకుంటూ..

పరిస్థితులు ఎంత ఎదురుతిరిగినా, చుట్టూ ఉన్న వారు ఎన్ని అవమానాలు చేసినా, నిర్దేశించుకున్న గమ్యానికి చేరుకుంటారు చాలామంది. ఆత్మవిశ్వాసంతో వాళ్లు వేసే ప్రతి అడుగూ ఎంతోమందిలో స్ఫూర్తినింపుతుంది. అలాంటి వారిలో ఒకరే హర్యానాకి చెందిన సంతోషీ దే. మైనింగ్ ప్రాంతంలో వాహనాలు నడపడం అంత ఆషామాషీ కాదు. అక్కడ ఎన్నో ఎత్తు పల్లాలు ఉంటాయి. వాటన్నింటినీ సమన్వయం చేసుకుంటూ ప్రతి క్షణం అప్రమత్తంగా ఉంటూ ముందుకెళ్లాలి. అలాంటి చోట సంతోషీ 40 టన్నుల ఓల్వో ట్రక్కును అవలీలగా నడిపేస్తోంది. ఒంటరి తల్లిగా కూతురి బాధ్యతను మోస్తున్న ఆ తల్లికి ఇదేమీ పెద్ద కష్టం కాదు. ఆమె జీవితంలో ఎదురైన పరిస్థితులు తెలుసుకుంటే ప్రతి ఒక్కరూ ఈమాటే అంటారు.

చాలా దూరం వచ్చేసింది..

సంతోషికి 16 ఏళ్లప్పుడు పెళ్లయ్యింది. వరకట్న వేధింపులతో నిత్యం గృహహింస చూసింది. ఎన్నో కలలతో అత్తింట్లో అడుగుపెట్టిన ఆమె ఆశలన్నీ తలకిందులయ్యాయి. అయినా ఆమె నిరాశచెందలేదు. వాటితో పోరాడింది. ఇప్పటికీ పోరాడుతూనే ఉంది. గర్భిణీగా ఉన్న సంతోషిపై వేధింపులు ఎక్కువయ్యాయి. ఈసారి ధైర్యం చేసి ఆమె ఇంటి నుండి బయటికి వచ్చేసింది. తొమ్మిదిమంది బిడ్డల్లో ఒకత్తైన సంతోషికి పుట్టింట్లో ఆదరణ దొరకలేదు. అయినా బాధపడలేదు. తన కాళ్లపై తానే నిలబడాలని బలంగా సంకల్పించుకుంది. అందుకే వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా దూరం లెక్కచేయకుండా ప్రయాణించింది. అలా అయినవాళ్లందరికీ దూరంగా చాలా దూరంగా హర్యానా నుండి తమిళనాడు చేరుకుంది. ఓ బట్టల మిల్లులో పనిచేసింది. ఆటో నడిపింది. బస్సు తోలింది. ఈ ప్రయాణం గురించి ఆమె ఇలా చెబుతోంది.

ఆటో డ్రైవరుగా..

'అత్తింట్లో నుండి బయటికి వచ్చాక బట్టల మిల్లులో పని ఉందని తెలిసింది. చాలా దూరం. అయినా వెళ్లాలని నిశ్చయించుకున్నాను. అప్పుడు నా బిడ్డ చాలా చిన్నది. అయినా భయపడలేదు. తనని తీసుకుని వెళ్లాను. మూడేళ్లు చాలా కష్టపడ్డాను. ఒక్కో రూపాయి జాగ్రత్తగా ఖర్చుపెట్టుకున్నాను. కాని ఇది చాలదు. నా బిడ్డ ఏ లోటూ లేకుండా పెరగాలంటే ఇంకా ఏదో చేయాలి అనుకున్నాను. అప్పుడే నాకు చెన్నయ్‌లో ఆటో నడుపుతున్న ఓ మహిళ కనిపించింది. చాలా ఆశ్చర్యమేసింది. తను ఆటో నడపగలిగితే నేనెందుకు నడపలేను అనుకున్నాను. ఆ ఆలోచన



నాలో పట్టుదలను పెంచింది' అంటున్న సంతోషి, అప్పటి వరకు తను భద్రపరుచుకున్న సొమ్ముతో లోను తీసుకుని ఓ ఆటో కొనుక్కుని 2015 నాటికి తన సొంత ఊరు క్యోన్‌ఝార్‌కి వచ్చేసింది.

ఉద్యోగం నుండి తీసేశారు..

ఇక్కడితో సంతోషి కథ ఆగిపోలేదు. ఈసారి సంతోషి తను సొంత కాళ్లపై నిలబడడమే కాదు. ఎవరిపై ఆధారపడకుండా జీవిస్తోంది. ఈ ధైర్యం ఆమెని భువనేశ్వర్ వైపు అడుగులు వేసేలా చేసింది. 2017లో భువనేశ్వర్ చేరుకున్న సంతోషి, కూతుర్ని స్కూల్లో చేర్పించి, రోజూ ఆటో నడుపుతూ జీవించేది. ఆమె సంకల్పం తనని ఎంతోమంది ప్రముఖుల దృష్టిలో పడేలా చేసింది. గౌరవాలు, ప్రశంసలు, అవమానాలు ఏవి ఎదురైనా సంతోషి తన గమ్యాన్ని ఆపలేదు. ఈసారి పెద్ద పెద్ద వాహనాలను నడపడంపై శ్రద్ధ పెట్టింది. శిక్షణ తీసుకుంది. ఒరిస్సా ట్రాన్స్‌పోర్టులో 'ఎంఒ' బస్సు నడిపే స్థాయికి చేరుకుంది. అలా 2021 నాటికి ఒరిస్సాలో బస్సు నడిపే ఏకైక మహిళా డ్రైవరుగా గుర్తింపు పొందింది. అప్పటి మీడియాలో సంతోషి గురించి ప్రముఖంగా రాశారు కూడా. అయితే ఈ ప్రశంసలు ఆమె స్థాయిని పెంచలేదు.. ఉద్యోగం పోయేలా చేశాయి. 'రైల్వే స్టేషను నుండి పాత్రపాద రూట్‌లో నేను ఎంఒ బస్సును నడిపేదాన్ని. మీడియాలో నాగురించి వచ్చిన నెల తరువాత నన్ను ఉద్యోగం నుండి తొలగించారు. కారణమేంటో ఇప్పటివరకు తెలియదు' అంటోంది అమాయకంగా.

సవాళ్లు దాటుకుంటూ..

ఇప్పుడు సంతోషి జీవితం మళ్లీ మొదటికొచ్చింది. తన ఏకైక ఆదాయవనరు ఆటోతో మళ్లీ రోడ్డుపైకి వచ్చింది. అయితే ఈసారి మరో అవకాశం ఆమెని ఇంకోమెట్టు ఎక్కించింది. ఆరు నెలల క్రితమే ఓ మైనింగ్ కంపెనీ ఆమె సామర్థ్యాన్ని గుర్తించి, ఓల్వా ట్రక్కు డ్రైవరుగా అవకాశం ఇచ్చింది. నెలకు రూ.22000 జీతంతో ప్రస్తుతం సంతోషి కూతురి భవిష్యత్తు గురించి బంగారు కలలు కంటోంది. ఇదంతా సంతోషికి సమాజంలో ఎదురైన సవాళ్లు. మరి ఆమె జీవితంలో వచ్చిన ఇబ్బందుల గురించి తెలుసుకోకపోతే సంతోషి గురించి మనకి సగమే అర్థమౌతుంది.

ప్రధానిని కలవాలని..

వ్యక్తిగత జీవితంలో సంతోషి పెద్ద యుద్ధమే చేస్తోంది. అత్తింటి నుండి బయటికి వచ్చిన కొన్నేళ్లకి భర్త నుండి విడిపోవాలని విడాకులకు దరఖాస్తు చేసింది. అయితే భర్త ఇందుకు అంగీకరించలేదు. అతని అనుమతి లేనిదే విడాకులు మంజూరుకావని కోర్టు తేల్చిచెప్పింది. సంతోషికి ఏం చేయాలో తెలియలేదు. ఆటో తీసుకుని ఢిల్లీకి వెళ్లిపోయింది. అది 2017వ సంవత్సరం. ప్రధానమంత్రిని కలిస్తే విడాకులు ఇప్పిస్తారేమోనని సంతోషి ఆశ. నిరక్షరాస్యురాలైన సంతోషికి తెలిసింది ఇదే. 'ఆ రోజు నేను ప్రధానమంత్రిని కలవలేదు. కాని మంత్రిని కలిసి నా గోడు చెప్పాను' అంటోంది అమాయకంగా.

ఎక్కడికైనా ఆటోలోనే..

ప్రస్తుతం ట్రక్కు డ్రైవరుగా జీవిస్తున్నా, ఏమాత్రం ఖాళీ సమయం దొరికినా ఆటో నడుపుతూ కనిపిస్తుంది సంతోషి. ఇల్లు కట్టుకుంది. తల్లిని చూసుకుంటోంది. కూతుర్ని హాస్టల్లో పెట్టి చదివిస్తోంది. మొన్నామధ్య అయోధ్య రామమందిరం ప్రారంభానికి ఒరిస్సా నుండి ఆటోలో బయలుదేరింది. ఆమె విశ్రాంతి తీసుకున్న ప్రతి చోటా, తన కథ అక్కడ ఎంతోమందిలో స్ఫూర్తినింపింది. సమస్యలు ఎన్ని చుట్టుముట్టినా దృఢనిశ్చయంతో వాటన్నింటినీ అధిగమిస్తున్న సంతోషి లాంటి మహిళలు మనచుట్టూ ఎంతోమంది.

చలికాలంలో పెదవుల సంరక్షణ

చలికాలంలో గాలిలో తేమ తక్కువగా ఉండడం వల్ల పెదవులపై పగుళ్లు ఏర్పడతాయి. ఈ సమస్యను నివారించడానికి కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే సరిపోతుంది.

నీరు తాగాలి : పగటిపూట తగినంత నీరు త్రాగడం వల్ల పెదవుల పగుళ్ల సమస్యను కొంతమేర తగ్గిస్తుంది.

నెయ్యి లేదా వెన్న : నెయ్యి, వెన్న రెండూ చర్మానికి చాలా పోషకమైనవి. చలికాలంలో రాత్రి పడుకునే ముందు పెదవులపై నెయ్యి లేదా వెన్న రాసుకోవాలి. ఇది సహజమైన మాయిశ్చరైజర్‌గా పనిచేసి పెదవులకు తేమను అందిస్తుంది.

తేనె : తేనె సహజ హైడ్రేటింగ్ ఏజెంట్. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు కూడా పుష్కలంగా ఉంటాయి. తేనెను నేరుగా పెదవులపై అప్లై చేసి కొద్దిసేపటి తర్వాత కడిగేయాలి. ఇది పెదాలను మృదువుగా ఇంకా ఆరోగ్యంగా ఉంచుతుంది.

కొబ్బరి నూనె : కొబ్బరి నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి పొడి, పగిలిన పెదాలను నయం చేయడంలో సహాయపడతాయి. శీతాకాలంలో కొబ్బరి నూనెను రోజుకు చాలా సార్లు ఉపయోగించవచ్చు.

అలోవెరా జెల్ : ఇందులో ఉండే కూలింగ్ గుణాలు పెదవులకు ఉపశమనం కలిగించి, పగిలిపోకుండా చేస్తుంది.

వేప నూనె : వేప నూనె యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగిఉంటుంది. ఇది పగిలిన పెదవులపై రాస్తే, పెదవులు మదువుగా మారతాయి.

నువ్వుల నూనె : క్రమం తప్పకుండా నువ్వుల నూనెను పెదవులపై రాయడం వల్ల పెదాలు పొడిబారడం, పగిలిపోవడం వంటివి నివారించవచ్చు.

వ్యవసాయశాఖలో బదిలీల రగడ!

- లాభదాయక స్థానాలైనందున ట్రాన్స్‌ఫర్లు వద్దంటున్న కొందరు అధికారులు
- ఆపించేందుకు ప్రభుత్వ పెద్దలకు భారీగా ముడుపులు
- నిలిచిపోయిన మార్పులు
- ఆరోగ్య, ఇతరత్రా తీవ్ర సమస్యలెదుర్కొంటున్న వారికి అన్యాయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

వ్యవసాయశాఖలో బదిలీల గొడవ రగులుతోంది. ట్రాన్స్‌ఫర్ల వలన ప్రస్తుతం తమకు లభిస్తున్న ఆమ్యామ్యాలు, ఇతరత్రా సౌకర్యాలు కోల్పోవలసి వస్తున్నందున కొంత మంది కీలక అధికారులు ప్రభుత్వంలోని ఒకరిద్దరు పెద్దలను పట్టుకొని ఈ సంవత్సరానికి బదిలీలు లేకుండా చక్రం తిప్పినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇప్పుడున్న స్థానాలు అత్యంత సౌకర్యవంతంగా ఉన్న అధికారులు తమకు ప్రస్తుతం బదిలీ అవసరం లేదనుకునే వారు భారీగా ముడుపులు సమర్పించుకున్నట్లు వ్యవసాయశాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ట్రాన్స్‌ఫర్లు వద్దనుకునే వారి నుంచి పెద్ద మొత్తంలో సొమ్ములు వసూలు చేసి ప్రభుత్వ పెద్దలకు, ఆ పెద్ద కార్యాలయంలోని ఒకరిద్దరికి సొమ్ము ముట్టజెప్పినట్లు సమాచారం. కొంత మంది ఆయాచిత ప్రయోజనాల కోసం మొత్తంగా వ్యవసాయశాఖలో బదిలీలు నిలిచిపోయాయి. దాంతో ఆరోగ్య, ఇతరత్రా కారణాల వలన బదిలీలు తప్పనిసరి అయిన వారు, నిబంధనల ప్రకారం ట్రాన్స్‌ఫర్‌లకు అర్హులైన వారు అన్యాయమై పోతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరి స్వలాభం కోసం తాము బలవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. ఇంకో ఏడాది పాటు ఇబ్బందులు పడాల్సి వస్తుందని మధన పడుతున్నారు.

బ్యాన్ సడలించినా...

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని సడలించి ఆగస్టులో మార్గదర్శకాలిస్తూ జిఒ జారీ అయింది. ఆగస్టు 19 నుంచి ఆ నెలాఖరు వరకు బ్యాన్‌ను సడలించారు. బదిలీలపై నిషేధాన్ని ప్రభుత్వం కొన్నాళ్లు సడలించడం ఎప్పుడూ జరిగేదే. ఉద్యోగుల సౌకర్యార్థం, వారు ప్రజలకు నాణ్యమైన సేవలందించే ఉద్దేశంతో బ్యాన్ సడలించినట్లు ఉత్తర్వుల్లో సర్కారు పేర్కొంది.

అత్యవసర పనుల్లో ఉన్న కొన్ని డిపార్టుమెంట్లకు వెసులుబాటు మేరకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆమోదం తీసుకొని బదిలీలు చేసుకోవచ్చని పేర్కొంది. ఆ విధంగా వెలుసుబాటు ఇచ్చిన డిపార్ట్‌మెంట్లలో వ్యవసాయశాఖ ఉంది. ఖరీఫ్ సీజన్ అప్పటికే మొదలైనందున వ్యవసాయ కార్యకలాపాలకు ఇబ్బందులు కలగకూడదనే వెసులుబాటు ఇచ్చారు. ఇ-క్రాప్ నమోదులు పూర్తయ్యాక బదిలీలు ఉంటాయని ఆశావహులు ఎదురు చూశారు. వారి ఆశలపై తమలోని వారే కొందరు నీళ్లు చల్లారని, వచ్చే సంవత్సరం మే వరకు బదిలీల కోసం ఎదురు చూడాల్సి వస్తోందని వాపోతున్నారు.

ఐదేళ్ల వారి పనే

ట్రాన్స్‌ఫర్ల గైడ్‌లైన్స్ ప్రకారం ఒకే చోట ఐదేళ్లు పని చేసిన వారిని తప్పనిసరిగా అక్కడి నుంచి మార్చాలి. ఇప్పటికే ఒకే స్థానంలో ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారిలో పలువురు తమకు అక్కడ అన్ని విధాలా లాభదాయంగా ఉండటంతో బదిలీలు కోరుకోవట్లేదు. అటువంటి వారు దాదాపు వంద మంది వరకు ఉన్నారని సమాచారం. వ్యవసాయాధికారి (ఎఒ), సహాయ సంచాలకులు (ఎడి) ఎక్కువ మంది ఉన్నారని తెలిసింది. ఉప సంచాలకులు (డిడి) కూడా కొద్ది మంది ఉన్నారని చెబుతున్నారు. ట్రాన్స్‌ఫర్లు వద్దనుకునే వారిలోనే ఒక బృందంగా ఏర్పడి, తమలాంటి మిగతా అధికారుల నుంచి ఒక్కొక్కరి నుంచి రేటు నిర్ణయించి వసూలు చేసి, ప్రభుత్వ పెద్దలకు ముట్టజెప్పారని చెబుతున్నారు. పెద్ద మొత్తంలోనే వసూలు చేశారని తెలిసింది. దాంతో పెద్దలు ఈ ఏడాదికి వ్యవసాయశాఖలో బదిలీలు లేకుండా చేశారని సమాచారం. ఇటీవల జరిగిన ఉద్యోగులు సమావేశంలో బదిలీల అంశంపై వాడి వేడి చర్చ జరిగిందని తెలిసింది. బదిలీల నిలుపుదలపై కొందరు నాయకులను సహచర ఉద్యోగులు నిలదీయగా, ప్రభుత్వంలోని పెద్ద అధికారి ప్రస్తుతానికి వద్దన్నారని తప్పుడు సమాచారం ఇచ్చినట్లు అధికారుల్లోనే చర్చ జరుగుతోంది.

కల నెరవేరింది: గుకేశ్

- చెస్ రారాజుకు అభినందనల వెల్లువ

సింగపూర్: ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించడంతో తన కల సాకారమైందని 18 ఏళ్ల దొమ్మ రాజు గుకేశ్ పేర్కొన్నాడు. ఈ క్షణం కోసం తాను దశాబ్దకాలంగా కలలు కన్నానని, అది నేటితో నెరవేరినందుకు సంతోషంగా ఉందని తెలిపాడు. ఈ విజయాన్ని ఊహించలేదని, అందుకే కాస్త భావోద్వేగానికి లోనయ్యానని అన్నాడు. దొమ్మరాజు గుకేశ్ మే 29, 2006లో తమిళనాడులోని చెన్నైలో జన్మించాడు. తండ్రి డాక్టర్ రజనీకాంత్ ఈఎన్‌టి నిపుణుడు. తల్లి డాక్టర్ పద్మ మైక్రోబయాలజిస్టు. గుకేశ్ పుట్టి పెరిగింది తమిళనాడులోని చెన్నైలో అయినా.. అతని స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా. గుకేశ్ ఏడేళ్ల ప్రాయంలోనే తన టాలెంట్‌ను తొలిసారి వెలుగులోకి తెచ్చాడు. 2015లో ఆసియా స్కూల్ ఆఫ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో అండర్-9 విభాగంలో విజేతగా నిలిచాడు. 2018లో ప్రపంచ యూత్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను, ఆ తర్వాత ఆసియా యూత్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో ఐదు బంగారు పతకాలు సాధించాడు. 2017లో అంతర్జాతీయ హోదా పొంది ఆ తర్వాత రెండేళ్లకే చెస్ చరిత్రలో మూడో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్ మాస్టర్‌గా రికార్డు సాధించాడు. ఒక్కో మెట్టు ఎదుగుతూ.. ఆసియా చెస్ ఫెడరేషన్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ 2023గా ఎంపికయ్యాడు. తాజాగా 18 ఏళ్ల వయసులో ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్ టైటిల్‌ను నెగ్గి పలు రికార్డులను తన పేర లిఖించుకున్నాడు. విజేతగా నిలిచిన గుకేశ్‌కు రూ.5కోట్లు, రన్నరప్ లిరెన్‌కు రూ.3.40కోట్ల ప్రైజ్ మనీ దక్కింది.



దేశం గర్వపడేలా చేశావు: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

గుకేశ్.. దేశం గర్వపడేలా చేశాడని భారత రాష్ట్రపతి పేర్కొన్నారు. ట్విటర్(ఎక్స్)లో ద్రౌపది ముర్ము.. గుకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

"అద్భుతమైన విజయం సాధించిన గుకేశ్‌కు అభినందనలు. అతడి అసమాన ప్రతిభ, కృషి, సంకల్పాల ఫలితమే ఈ విజయం. చెస్ చరిత్రలో గుకేశ్ పేరును సుస్థిరం చేయడమే కాకుండా లక్షలాది మంది యువతకు గొప్ప కలలు కనేందుకు ఈ గెలుపు ప్రేరణగా నిలుస్తుంది" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

చెస్‌కు, భారత్‌కు, డబ్ల్యూసిఏకు, తనకూ ఇది గర్వించదగ్గ క్షణమని దిగ్గజ చెస్ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్ పేర్కొన్నారు.

18 ఏళ్లకే ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన చెస్ ఛాంపియన్‌గా నిలిచి చరిత్ర సృష్టించిన తెలుగు కుర్రాడు, భారత యువ గ్రాండ్‌మాస్టర్ గుకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు. ఈ అద్భుతమైన విజయంతో దేశం మొత్తం వేడుక చేసుకుంటోంది. భవిష్యత్తులో మరెన్నో విజయాలు, ప్రశంసలు పొందాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ట్వీట్ చేశారు.

గుకేశ్ విజయంపై ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా స్పందిస్తూ.. "ఈ ఆనంద క్షణాన యావత్ దేశం మీతో కలిసి డ్యాన్స్ చేస్తోంది" అంటూ గుకేశ్ తన కుటుంబసభ్యులతో గతంలో డ్యాన్స్ చేస్తున్న వీడియోను షేర్ చేశారు.



గాయత్రి, త్రీసా జోడి గెలుపు

హాంగ్జౌ: ప్రతిష్ఠాత్మక బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ టూర్ ఫైనల్స్ గ్రూప్‌స్టేజ్ రెండో గేమ్‌లో భారత మహిళా షట్లర్ల జోడీ త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట విజయం సాధించింది. గురువారం జరిగిన గ్రూప్‌స్టేజ్ రెండో గేమ్‌లో త్రీసా-గాయత్రి 21-19, 21-19తో మలేషియాకు చెందిన త్రిన్నాహ్-తాన్ జోడీని చిత్తుచేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో భారత జంట విజయం సాధించడం విశేషం. ఇక బుధవారం జరిగిన మహిళల డబుల్స్ తొలి రౌండ్ పోరులో గాయత్రి గోపీచంద్, త్రీసా జోలీ 22-20, 20-22,14-21తో చైనాకు చెందిన లు షెంగ్ షు, టాన్ నింగ్ ద్వయం చేతిలో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఒలింపిక్స్ రజత విజేత అయిన షెంగ్ షు, టాన్ నింగ్ అద్భుతంగా పుంజుకుని పోటీలోకి వచ్చారు. శుక్రవారం జరిగే చివరి లీగ్‌లో జపాన్ జంట మత్సుయామా-షిదాలతో తలపడనున్నారు. బిడబ్ల్యు ఎఫ్ టాప్-8 ర్యాంకింగ్స్‌లో ఉన్న షట్లర్లు మధ్య ఈ టైటిల్ పోరు జరగనుంది.


ఛాంపియన్స్ ట్రోఫీ ఫార్మాట్‌లో మార్పులు?



లాహోర్: పాకిస్తాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీపై ఇంకా అనిశ్చితి వీడలేదు. పాకిస్తాన్‌కు వెళ్లేందుకు బిసిసిఐ విముఖత చూపుతుండగా.. టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించే విషయంపై పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు(పిసిబి) పట్టు వీడటం లేదు. దీంతో షెడ్యూల్ విడుదల వాయిదా పడుతూ వస్తోంది. టోర్నీ ఫిబ్రవరి 19-మార్చి 9 మధ్య జరగాల్సి ఉండగా.. ఇంకా 75 రోజుల కంటే తక్కువ సమయమే ఉంది. ఈ నేపథ్యంలోనే షెడ్యూల్ తొందరగా విడుదల చేయాలని అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి)పై ఒత్తిడి పెరుగుతోంది. షెడ్యూల్ ప్రకటన మరింత ఆలస్యమైతే టోర్నీలో భారీ మార్పు జరిగే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీని 50 ఓవర్ల ఫార్మాట్‌లో కాకుండా టి20 ఫార్మాట్‌లో నిర్వహించాలని బ్రాడ్‌కాస్టర్స్, కొంతమంది వాటాదారులు ఈ ప్రతిపాదనను తెరపైకి తీసుకొస్తున్నారు. 'ప్రతిష్టంభన కొనసాగితే ఛాంపియన్స్ ట్రోఫీని టీ20 ఫార్మాట్‌గా మార్చాలని కొంతమంది వాటాదారులు కోరే అవకాశం ఉంది. వన్డేలకు రానురాను ఆదరణ తగ్గిపోతుండటంతో టోర్నమెంట్‌ను టీ20 ఫార్మాట్‌గా మార్చితే సులభంగా, వేగంగా మార్కెటింగ్ చేసుకోవచ్చు" అని వారి వాదన.

ఒలింపిక్స్‌లో క్రికెట్..?

బ్రిస్బేన్ కమిటీతో ఐసిసి చైర్మన్ జే షా భేటీ



బ్రిస్బేన్: ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్‌కు చోటు దక్కనుంది. 128 ఏళ్ల తర్వాత మళ్లీ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు దక్కే ఛాన్స్ ఉంది. 2028 లాస్ ఏంజిల్స్ విశ్వ క్రీడల్లో క్రికెట్‌కు చోటు కల్పించే అంశంపై గురువారం జరిగింది. ఐసిసి చైర్మన్‌గా జే షా ఈ సమావేశంలో పాల్గొన్నారు. బ్రిస్బేన్ ఒలింపిక్స్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు. సమ్మర్ క్రీడల్లో ఒలింపిక్స్‌ను జోడించాలా? వద్దా? అన్న అంశంపై చర్చించారు. లాస్ ఏంజిల్స్ క్రీడలకు ఓకే చెప్పినా.. బ్రిస్బేన్ క్రీడలకు ఇంకా కన్ఫర్మేషన్ దక్కలేదు. బ్రిస్బేన్ అధికారులతో జరిగిన చర్చకు సంబంధించిన వీడియోను జే షా తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. బ్రిస్బేన్ ఆర్గనైజింగ్ కమిటీ చీఫ్ సిండీ హుక్, క్రికెట్ ఆస్ట్రేలియా సిఇవో నిక్ హక్లే ఆ మీటింగ్‌కు హాజరయ్యారు. శనివారం నుంచి ఆస్ట్రేలియాతో గబ్బా స్టేడియంలో జరిగే మ్యాచ్‌ను జే షా వీక్షించనున్నారు.

మళ్లీ ఓడిన తెలుగు టైటాన్స్

ప్రొ కబడ్డీ సీజన్-11



పూణే: ప్రొ కబడ్డీ సీజన్-11లో తెలుగు టైటాన్స్ మరో ఓటమిని చవిచూసింది. దబాంగ్ ఢిల్లీతో గురువారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో టైటాన్స్ 27-33పాయింట్ల తేడాతో పరాజయంపాలైంది. టైటాన్స్ జట్టులో విజయ్ (10), ఆశీశ్(8) రైడ్స్‌లో రాణించగా.. ట్యాకిల్స్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఇక దబాంగ్ ఢిల్లీ జట్టులో నవీన్ కుమార్(11), ఆషు మాలిక్(9) రైడ్స్‌లో రాణించగా.. ట్యాకిల్స్‌లో యోగేశ్, ఆశీశ్ మెరిసారు. ఇక ఢిల్లీ జట్టు నాలుగుసార్లు టైటాన్స్‌ను ఆలౌట్ చేయగా.. టైటాన్ జట్టు రెండుసార్లు మాత్రమే ఢిల్లీని ఆలౌట్ చేయగల్గింది. యుపి యోధా-బెంగాల్ జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్ 31-31పాయింట్లతో డ్రా అయ్యింది.

ప్రొ కబడ్డీలో నేడు...

తమిళ్ తైలవాస్ × పట్నా పైరెట్స్(రాత్రి 8.00గం॥లకు)
పుణేరి పల్టన్ × బెంగళూరు బుల్స్(రాత్రి 9.00గం॥లకు)

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68